## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ

وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 45

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**05 నవంబర్ 2020, 18 రబీఉల్ అవ్వల్ 1442, 29 నభువ్వత్ 1399.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا حُيِّيْتُمْ بِتَحِيَّةٍ

فَحَيُّوْا بِاَحْسَنَ مِنْهَآ اَوْ رُدُّوْهَا ۗ

اِنَّ اللهَ كَانَ عَلٰى كُلِّ شَيْءٍ حَسِيْبًا

అనువాదం: ఒకవేళ ఎవరైన నీకు స్నేహ పూర్వకముగా ఏదేని వస్తువును బహూకరించినచో అందుకు ప్రతి ఫలముగా అంతకు మించిన ఉత్తమమైన దానిని బహుకరించుము లేదా అందుకు సమానమైన దానినైన బహుకరించుము. నిశ్చయముగా అల్లాహ్ ప్రతి వస్తువును పరిగణములోకి తీసుకొనును. (నిసా: 87)

## ఒకరోజు తప్పకుండా మనం మరణించి, ఈ ప్రపంచమును వీడి పరలోకమునకు వెళ్ళవలసి యుండును.

### ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

హుజూర్ (అ) ఇట్లు తెల్పిరి: ఇప్పుడు నేను ఉపదేశించుటకు గల కారణమేమనగా, మానవ జీవితానికి ఎలాంటి భరోసా లేదు. ఇప్పుడు నా వద్ద సమావేశమైన సభ్యులు బహుశా వచ్చే సంవత్సరము వరకు జీవించి ఉండకపోవచ్చునని నేను భావిస్తున్నాను. వచ్చే సంవత్సరము వరకు కొందరు అనుచరులు ఈ ప్రపంచములో ఉండరని నేను కొన్ని రోజుల క్రితమే ఒక సత్య స్వప్నమును చూశాను. ఆ సత్య స్వప్నములో ఎవరెవరి చూపించడం జరిగిందో నేను ఖచ్చితముగా తెలుపలేను. ఇందుకు కారణం, ప్రతి వ్యక్తి స్వయముగా పరలోక ప్రయాణం కొరకు సిద్ధముగా ఉండాలనే ఉద్దేశంతోనే ఇలా చూపడం జరిగింది. నేను ఇప్పుడే మీ ముందు తెల్పినట్లుగా నాకు ఎవరి పేర్లను తెలియ పర్చలేదు. కాని నేను అల్లాహ్ తాలా అనుగ్రహించిన వివేకంతో తెల్పునదేమనగా ఇది నిశ్చయముగా దైవ నిర్ణయం. ఒకరోజు తప్పకుండా మనం మరణించి ఈ ప్రపంచమును వీడి పరలోకమునకు వెళ్ళవలసి యుండును. కావున నా వద్ద ఉన్నటువంటి వ్యక్తులు, మిత్రులు నా ఈ మాటలను కథలుగా, గాధలుగా భావించకుడు. ఇది అల్లాహ్ తాలా నుండి, అతని అవతార పురుషుని నుండి చేయబడు ఉపదేశముగా భావించవలెను. అతడు చాలా ప్రయోజనకరంగా, శ్రేష్టమైన లాభము కొరకు, మనస్ఫూర్తిగా మీకు తెలియపర్చును.

దేవుని ఉనికిపై విశ్వాసం:-

నేను మరల నా మిత్రులకు తెలియజేయున దేమనగా, ఈ విషయాన్ని చాలా బాగా గుర్తుంచుకొనుము. మనస్ఫూర్తిగా ఆలకించి, మనస్సులో పదిల పర్చుకొమ్మని నేను మరల హెచ్చరిస్తున్నాను. అల్లాహ్ తాలా తన పవిత్ర గ్రంథమైన ఖుర్ఆన్‌లో తన ఉనికిని, తన ఏకేశ్వరత్వంను గూర్చి ఎంతో వైభముగా చాలా సులువైన ఆధారాలతో నిరూపించాడు. అతడొక గొప్ప స్వభావికుడు, తేజోమయుడు. అట్టి వైభవోపేతుడైన స్వభావికుడి శక్తియుక్తులను, మహిమలను చూసి కూడ అతని ఉనికిలో అనుమానములను, సంకోచములను వ్యక్తపర్చువారు చాలా దురదృష్టవంతులని నిశ్చయముగా తెలుసుకొనుడు. అల్లాహ్ తాలా తన వైభవోపేతమై ఉనికిని గూర్చి, సర్వశక్తిమంతుడైన స్వభావికుడని ఆధారాలను చూపుతూ ఇలా తెలిపెను. అఫిల్లాహి షక్కున్ ఫాతిరి స్సమావాతి వల్ అర్జి (ఇబ్రాహీం:11) భూమ్యాకాశములను సృష్టించినట్టి అల్లాహ్ ఉనికిలో కూడ అనుమానం ఉందునా?. ఒక నిర్మాణమును చూసి నిర్మించిన వారిని విశ్వసించడం ఇది ఎంతటి చక్కటి, స్పష్టమైన ఆధారమో చూడండి.

### ఈ సమాజపు రెండవ భాగం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వర్గం అవుతుంది.

అనువాదం: భూమ్యాకాశములలో నున్న దంతయు అల్లాహ్‌నే స్తుతించును. అతడు రాజు, పరిశుద్ధుడు. శక్తిమంతుడు. వివేకవంతుడు. ం నిరక్ష రాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథపు, వివేకపు బోధ బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడివుండిరి. ం వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు. వివేక వంతుడు. ం ఇది అల్లాహ్ అనుగ్రహము. దానిని అతడు కోరిన వానికి ప్రసాదించును. అల్లాహ్ చాలా గొప్ప అనుగ్రహము గలవాడు. **(జుమఅ: 2-5)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పినారు: ''దైవ గ్రంథములో ఈ అంశం నిర్ణయించబడింది. అదేమనగా ఈ సమాజపు రెండవ భాగం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వర్గం అవుతుంది. అందుకే అల్లాహ్ తాలా ఈ వర్గమును వేరుగా ప్రస్తావించాడు. అతడు తెల్పినట్లుగా **వ ఆఖరీనా మిన్ హుం లమ్మ యల్‌హఖూ బిహిం** అనగా ముహమ్మదియ్య సమాజంలో మరొక వర్గం గలదు. అది తరువాత చివరి కాలంలో బహిర్గతము కానున్నది. సహీ హదీస్‌లో ఈ విధముగా గలదు. ఈ సూక్తి అవతరించిన సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ హస్తంను హజ్రత్ సల్మాన్ ఫార్సీ భుజంపై పెట్టి **లౌ ఖానల్ ఈ మాన్ ముఅల్లఖన్ బిస్సురయ్య లనా లహూ రజులున్ మిన్ ఫారిస్** అని ప్రకటించిరి. వాస్తవానికి ఈ భవిష్యవాణి నా గురించి చేయడం జరిగింది. ఈ భవిష్యవాణిని బలపర్చుతూ అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదియ్యలో కూడ ఈ హదీస్‌నే దైవవాణి రూపంలో నాపై అవతరింపజేసెను. దైవవాణి ప్రకారముగా చూసినచో నా కన్న ముందు ఈ భవిష్యవాణికి ఎవరు కూడ అర్హులు లేకుండిరి. అల్లాహ్ సువార్తవాణి కేవలం నన్నే ఇందుకు అర్హుడిగా ఎంచుకొన్నది. అల్ హందులిల్లాహ్.

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును).

హజ్రత్ క అబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చోని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయవలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయవలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు. **( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)**

హజ్రత్ ఫజాలా (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి నమాజ్‌లో దుఆ చేయుచుండగా వినెను. అతడు అల్లాహ్ తాలాను స్తుతించలేదు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపలేదు. ఈ విషయమై వారు (స) ఇట్లు తెల్పిరి: అతడు తొందర పడినాడు, సరైన పద్ధతిలో దుఆ చేయలేదు. వారు (స) ఆ వ్యక్తిని తమ వద్దకు తీసుకొని, మీలో ఎవరైన నమాజ్‌లో దుఆ చేయుచున్నచో ముందుగా అల్లాహ్‌ను స్తుతించుము. ఆ తరువాత ప్రవక్తపై దురూద్ పంపుము. ఆ తరువాత తమ కోరికాను సారం దుఆలు చేనుకొనుము. **(అబూ దావూద్, కితాబు స్వాలాతు, బాబ్ ద్దుఆ)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**దైవాభిమానం, ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానం వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జీవిత చరిత్ర.**

ప్రపంచములో అంధాకరం, అజ్ఞానం పెరిగిపోయినప్పుడు మానవాళి సంస్కరణ మరియు మార్గ దర్శనానికై అల్లాహ్ తాలా తన ప్రతి నిధులను అవతరింపజేస్తాడని చరిత్ర మనకు సాక్ష్యమిస్తున్నది. వారు తమ ఆచరణాత్మక కార్యాలతో ప్రజలను సంస్కరించి ఋజుమార్గం వైపు తీసుకవస్తారు, ఈ సాంప్రదాయము ప్రకారమే అల్లాహ్ మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసినాడు. మరియు అంతిమ యుగంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య ప్రేమి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసినాడు.

అంతిమ యుగపు సంస్కర్త హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరిత్రను అధ్యాయనం చేసినచో వారిలో మనకు అనేక ఉత్తమమైన నైతిక సుగుణాలు కనిపిస్తాయి. కాని వీటి అన్నింటిలో ముఖ్యమైన మరియు మానవాళి సంస్కరణ జీవిత లక్ష్యయాన్ని చేరుకునే వాటిలో మూడు గుణాలు చాలా ప్రధానమైనవి. అందులో 1) నిజ దైవం పట్ల ప్రేమాభిమానం 2) అల్లాహ్ గ్రంథముపై (ఖుర్ఆన్) ప్రేమ 3) అల్లాహ్ ప్రవక్తపై అభిమానం అనగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రేమాభిమానం ఈ మూడు నైతిక లక్షణాలు వారి ప్రతి రచన ఉపన్యాసం మరియు వాక్కు మరియు పనిలో ప్రతి కదలిక ప్రశాంతతలోను ఈ ప్రేమాభిమానాల స్పూర్తితోనే వారి చరిత్ర నిండి యున్నది. మరియు ప్రపంచ చరిత్ర ఇందుకు సాటి చూపలేని స్థాయిలో ఇవి ఉన్నవి.

ఖుర్ఆన్ మజీద్‌లో అల్లాహ్ మానవ సృష్టి ముఖ్యోద్దేశం దైవారాధన అని తెల్పినాడు.కావున మానవుడు తన సృష్టి ముఖ్యోద్దేశాన్ని పొందే అందుకై మనస్పూర్తిగా అల్లాహ్‌ను ఆరాధిస్తూ ఆ ఆరాధనలో వానికి ఒక మాధుర్యము అభిరుచి వస్తుంది. అంతేగాకా ఈ ఆరాధన ఫలితముగా క్రమ క్రముగా దైవ మరియు మానవుల మధ్య ధృడమైన సంబంధ మేర్పడుతుంది. ఈ సంబంధాన్ని దైవాభిమానం అంటారు.

గత ప్రవక్తలందరి మాదిరిగానే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్రను పరిశీలించినప్పుడు వారిలోను దైవ ప్రేమాభిమానం నిండియున్నదని తెలుస్తుంది. బాల్యంలోను, యవ్వనంలోను, వృద్ధాప్యంలోను జీవితపు ప్రతి దశలోను వారి(అ)లో ఈ సుగుణం మనకు ప్రత్యేకముగా కనపిస్తుంది. వారు (అ) నిలబడటం, కూర్చోవడం, నిద్రించడం మేల్కొవడం ప్రతి కదళిక మరియు వాక్కులోను అల్లాహ్ ప్రేమా భిమానాలను పొంది ఆయన్ను ప్రసన్నం చేసుకునేందుకై ఉండేవి.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెల్పినారు. “ దైవ ప్రసన్నతతోనే నిజమైన జీవనం లభిస్తుంది. నిజ జీవితమే ముక్తి మార్గం మరియు అది దైవ ప్రేమాభిమానం మరియు దైవ ప్రసన్నత పొందనిదే లభించదు.” (చశ్మయేమసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 366)

ఇందువలనే చూసేవారు వారి (అ)లో గొప్పదైవాభిమానం ఉండేదని తెల్పుతారు. వారు (అ) దైవ సంస్మరణ ఖుర్ఆన్ పారయణం మరియు నాఫిల్‌లోనే ఎక్కువగా నిమగ్నమై ఉండేవారు. దైవంతో ఎంత ధృడ సంబంధం ఉండేదనగా మానవుడు భౌతిక సుఖసౌఖ్యాలు ప్రపంచ అభివృద్ధి , ప్రశాంతత కోరుకునే యుక్త వయస్సులోనే అల్లాహ్ కోసం తన ఉద్యోగాన్ని సైతం వీడినారు. కావున ఒకానోక సందర్భములో వారి (అ) తండ్రిగారు ఒక సిక్కు భూస్వామి ద్వారా ఇలాగ ఒక కబురు పంపినారు. ఇప్పుడు నాకు బాగా తెలిసిన ఉన్నతిధికారి పదవిలో ఉన్నారు. ఒకవేళ నీవు ఏదైనా ఉద్యోగం చేయాలనుకుంటే వారి ద్వారా నీకు మంచి ఉద్యోగం ఇప్పిస్తాను. ఆ సిక్కు వారు (అ) ఈ సందేశాన్ని అందించిన తరువాత ఇది చాలా గొప్ప అవకాశమని దీని వదులు కోవద్దని సూచించారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్మోహమాటంగా ఇలా సమాధానం ఇచ్చారు. “నాన్న గారికి నాపై గల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు. నా ఉద్యోగం కోసం చింతించకండి. నేను ఎక్కడైతే ఉద్యోగంలో చేరాలో అక్కడే చేరిపోయాను. ”

(సీరతుల్ మహ్దీ, సంపుటి 1, భాగం 2, పుట 43)

ఈ సిక్కు భూస్వామి ఆశ్చర్యము మరియుఆందోళనతో వారి (అ) తండ్రి గారి విషయాన్ని అంత వివరించినారు. లోపాలు వేతికే తత్వం గల వారి (అ) తండ్రి గారు కొంత సేపు మౌనంగా ఉండి ఇలా అన్నారు.:– “ గులాం అహ్మద్ (అ) తాను ఉద్యోగం కుదుర్చుకున్నాను అన్నాడా?. అయితే మంచిది. అల్లాహ్ అతనిని ఎప్పుడు వృధా చేయడు”. ఆ తరువాత (అ) తండ్రిగారు నిస్సహాయతతో ఇలా తెల్పినారు. “ మిర్జా గులాం అహ్మద్ ఎంచుకున్న మార్గమే నిజమైనది. ప్రపంచ పనులలోనే మనం మన వయసంతటిని వృధా చేస్తున్నాము. ” (సీరత్ తయ్యాబాహ్ సేకరణ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఎం.ఏ పుట 3,4)

ఒకసారి ఒక సంఘటణ ఇలా జరిగింది. ఒక ఉన్నతాధికారి వారి (అ) తండ్రి గారిని మీకు చిన్న కుమారుడు కూడ ఉన్నాడని విన్నాను. కాని నేను ఇప్పటి వరకు అతనిని చూడనేలేదు అన్నాడు. అప్పుడు చిరు మందహాసంతో వారి (అ) తండ్రి ఇలా అన్నారు. నాకు చిన్న కుమారుడు కూడ ఉన్నాడు, కాని వారు నవ వదువు వలే తక్కువగా కనిపించెదరు. వారిని చూడాలంటే ఏదైన మస్జిద్‌కు వెళ్ళి చూడవచ్చు. వారు ఏకాంత ప్రియులు, వారిని మస్జిద్‌లో మాత్రమే చూడగలము. వారికి ప్రాపంచిక పనులలో ఎటువంటి ఆసక్తి లేదు. (సీరతుల్ మహ్దీ, సంపుటి 1, భాగం 2 పుట 367) వారు వారి (అ) పట్ల గల సానుభూతి సహజ ప్రేమవలన వారి (అ) జీవనోపాధి (నా తరువాత నా కుమారుడి పరిస్థితి ఏమిటి) గూర్చి ఎల్లప్పుడు ఆందోళన చెందేవారు. కాని ఇస్లాం దైవం గొప్ప విశ్వసనీయుడు మరియు బాధ్యతగలవాడు. కావున వారు (అ) తండ్రి గారి మరణానికి ముందే యుక్త వయస్సునుండి తన వెంటే ఉన్నా తన విధేయున్ని అల్లాహ్ ఈ అత్యంత తన దైవవాణితో ఇలా మనశ్శాంతి కల్పించినాడు “ అ లైసల్లాహు బికాఫిన్ అబ్దుహు ” అనగా ఓ నా విధేయుడా! నీవు ఎందుకు ఆందోళన చెందు తున్నావు, దైవం తన దాసుని కొరకు సరిపోడా?. (తజ్‌కిరా పుట 20)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ దివ్యవాణి గురించి ఎల్లప్పుడు ఇలా తెలిపేవారు. ఎంతో వైభవముగా మరియు మహాద్భుతముగా అవతరించిన ఈ దివ్యవాణి నా మనస్సులోతుల్లోకి తుపాకి తూటాల్లాగా దూసుకపోయి నాటుకుంది. ఆ తరువాత అల్లాహ్ తాలా నన్ను ఏ విధముగా పోషించినాడంటే ఏ తండ్రి లేదా బంధువు లేదా స్నేహితుడు అలా పోషించలేరు. ఇంకా ఇలా తెల్పినారు. ఆ తరువాత అల్లాహ్ తాలా నాకు చేసిన ఉపకారములను లేక్కించడం ఆసాధ్యం.(కితాబుల్ బరియ్యా, పుట 3)

వారి (అ) మనోభావాలను ఈ క్రింది పద్య పదాలతో గమనించవచ్చు.

ఇబ్‌తదా సే తేరేహి సాయమే మేరే దిన్ కటే
గోద్‌మే తేరి రహ్‌మే మస్లేహ్ తిఫిల్ షేర్‌ఖూర్.

అనగా మొదటి నుండి నేను నీ ఆస్థానంలోనే రోజులు వెల్లదీసినాను. నీ ఓడిలో ఒక సింహపు పిల్ల వలే గడిపాను. అల్లాహ్‌పై హజ్రత్ మసీహ్ మౌవూద్‌కు ఎంత ప్రేమాభిమానం ఉండేదంటే వారి (అ) నిద్రలోను పెదాలపై సుబ్‌హానల్లహ్ అనే పలుకులే ఉండేవి. (సీరతుల్ మహ్దీ, సంపుటి 1 భాగం 1, పుట 287) వారి (అ) మరణ సమయంలోను వారి పవిత్ర పెదాల నుండి అల్లాహ్ మేరే ప్యారే అల్లాహ్ ఓ అల్లాహ్ ! నా ప్రియమైన అల్లాహ్! అనే పదాలే ఉన్నవి. సిల్‌సిలా అహ్మదియ్యా సంపుటి 1, పుట 177) అప్పుడు కూడ వారు (అ) ఎంత ప్రశాంతముగా ఉన్నారంటే ఒక ప్రయాణికుడు తన సుదూర ప్రయాణం తరువాత తన గమ్యం స్థానాన్ని చేరుకున్నప్పుడు ఎంతటి ప్రశాంతముగా ఉన్నారు. కాని ఇవే గాకా వారి(అ) కు అల్లాహ్ పట్ల గల ప్రేమాభిమానంలను అంచాన వేసేందుకై వారు (అ) మరణం తరువాత హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి)కు లభించిన వారి (అ) ఏకాంతములో వ్రాసిన ఒక పుటలో గల పదాలు ఇవి. వారికి (అ) అల్లాహ్ పట్ల గల ప్రేమాభిమానాలను మనోభావాలను సాక్షాత్కరిస్తున్నాయి. ఇవి ఒక దాసుడు ఏకాంతములో తన ప్రభువుతో మాట్లాడినప్పుడు వ్రాసుకున్న వ్యాఖ్యాలు.......

(11వ పేజిలో చదువుము).

# జుమా ప్రసంగము

బద్రి అనుచరులలో నేడు ఒక అనుచరుడు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిను గూర్చి ప్రస్తావించెదను. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి అసలు పేరు ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్ కాగా, వారి తండ్రి పేరు అబ్దుల్లాహ్ బిన్ జర్రాహ్. అబూ ఉబైదహ్ రజి తన మారు పేరుతో ఎక్కువ ప్రసిద్ధి చెందారు. వారి వంశమును వారి తాత జర్రాహ్‌తో జోడించబడును. వారి తల్లి పేరు ఉమైమహ్ బిన్తె ఘనమ్. వారు ఖురైష్ వంశములోని బనూహారిస్ బిన్ ఫిహర్ వంశమునకు చెందినవారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తర్వాత ఎవరినైనా ఉత్తరాధికారిగా నియమించదలచినచో ఎవరిని నియమింతురని హజ్రత్ ఆయిషా రజిను ఒకసారి ప్రశ్నించగా, బదులుగా హజ్రత్ అబూబకర్ రజిను అని హజ్రత్ ఆయిషా రజి సమాధానమిచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి తర్వాత ఎవరిని? అని ప్రజలు మరల ప్రశ్నించగా, అందుకు హజ్రత్ ఉమర్ రజిను అని హజ్రత్ ఆయిషా రజి సమాధాన మిచ్చారు. హజ్రత్ ఉమర్ రజి తర్వాత ఎవరిని? అని మరల ప్రజలు ప్రశ్నించగా, అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిను అని హజ్రత్ ఆయిషా రజి సమాధాన మిచ్చారు.

ఉహద్ యుద్ధము రోజున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై రాయి విసిరినప్పుడు అదెంత గట్టిగా తగిలినవనగా వారి రక్షణ కవచంలోని రెండు శిలలు విరిగి వారి పవిత్ర చెంపలకు గ్రుచ్చుకొనెను.

అనంతరం సరయ్యహ్ సైఫుల్ బహ్ర్. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా పాల్గొనని యుద్ధములను సరయ్యహ్ అంటారు. ఈ సైన్యము హిజ్రి 8వ సం॥లో సముద్ర తీరము వైపు ప్రయాణమైనది. ఆ ప్రాంతంలో బనూ జుహైనహ్ అనే తెగవారు నివాసమున్నారు. ఈ యుద్ధమును జైషుల్ ఖబత్ అని కూడ అంటారు. ఈ పేరుకు గల కారణమేమనగా ఆహార కొరత వలన ఖబత్ అనే నామము గల ఆకులను తినవలసి వచ్చింది. మరొక అర్థము ఆకులను దులుపుట.

ఈ బృందాన్ని యుద్ధం కోసం కాకుండా కేవలం అవిశ్వాసుల రక్షణ కోసం పంపించడం జరిగింది. నేను ముందుగా తెల్పినట్లుగా ఇది శాంతి స్థాపనకు చేసిన ప్రయత్నం. ఒప్పందం చేసుకున్న తరువాత శత్రువులను కూడ కాపాడడం, ఒప్పందంను రద్దు చేయడానికి వారికి ఎలాంటి అవకాశంను కల్పించకపోవడం గొప్ప కార్యదక్షత.

హిజ్రి 10వ సంవత్సరము హజ్జతుల్ విదా సందర్భములో కూడ హజ్రత్ అబూ ఉబైదహ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి హజ్ యాత్ర చేశారు.

హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ బాధ్యతలు స్వీకరించిన తరువాత వారు బైతుల్ మాల్ బాధ్యతలను హజ్రత్ అబూ ఉబైదహ్ రజి గారికే అప్పగించారు. హిజ్రి 13వ సంవత్సరము హజ్రత్ అబూబకర్ రజి గారు వారిని సిరియా యుద్ధం కొరకు సైన్యాధక్ష్య బాధ్యతలను అప్పగించి, యుద్ధానికి పంపారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్‌ను అధిష్టించిన తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను సైన్యాధ్యక్ష బాధ్యతల నుండి తొలిగించి, ఆ బాధ్యతలను హజ్రత్ అబూ ఉబైదహ్ రజికే అప్పగించారు.

అజ్‌నాదైన్ యుద్ధం హిజ్రి 13వ సంవత్సరము జమాది ఉల్ అవ్వల్ లో జరిగింది. అజ్‌నాదైన్ అనే నగరం ఫలస్తీన్‌కు ప్రక్కన ఉన్నటు వంటి ఒక నగరం. ఈ నగరంలోనే ఒక లక్ష రోమన్ సైనికులతో ముసల్మానులు యుద్ధం చేశారు. కథనములో ఈ విధముగా గలదు: అజ్‌నాద్ సైన్యానికి అధ్యక్షుడిగా ఖైసర్-ఏ-రోమ్ హర్‌ఖిల్ సోదరుడు థియోడర్ కొనసాగాడు. 35వేల మంది ముస్లిం సైన్యం ఒక లక్ష రోమన్ సైన్యంతో పోరాడి వారిని ఓడించినది. అలా అజ్‌నాదైన్‌ను జయించినది.

పాకిస్తాన్ అహ్మదీయుల కోసం ప్రస్తుత రోజులలో చాలా అధికముగా దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారిని మౌల్వీల నుండి, ప్రభుత్వ అధికారుల దుష్టత్వముల నుండి కాపాడుగాకా!. అహ్మదీయులందరు అల్లాహ్‌తాలాతో మీ అనుబంధమును పెంచుకోండి. తద్వారా అల్లాహ్ సహాయ సహకారములు త్వరగా అందును గాకా!, ఈ కష్టాల నుండి అక్కడి అహ్మదీయులు మోక్షం పొందురు గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 అక్టోబర్ 2020, (02 ఇఖా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ - اَلرَّحْمٰنِ الرَّحِيْمِ - مٰلِكِ يَوْمِ الدِّيْنِ -

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ -

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ -

బద్రి అనుచరులలో నేడు ఒక అనుచరుడు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిను గూర్చి ప్రస్తావించెదను. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి అసలు పేరు ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్ కాగా, వారి తండ్రి పేరు అబ్దుల్లాహ్ బిన్ జర్రాహ్. అబూ ఉబైదహ్ రజి తన మారు పేరుతో ఎక్కువ ప్రసిద్ధి చెందారు. వారి వంశమును వారి తాత జర్రాహ్‌తో జోడించబడును. వారి తల్లి పేరు ఉమైమహ్ బిన్తె ఘనమ్. వారు ఖురైష్ వంశములోని బనూహారిస్ బిన్ ఫిహర్ వంశమునకు చెందినవారు. (అల్ అసాబ ఫీత్తమీజుస్సహాబ, సంపుటి 3, పుట 475, ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైహరూత్ లిబ్నాన్, 2005).

హజ్రత్ అబూఉబైదహ్ రజి రూపురేఖలను గూర్చి ఈ విధముగా చెప్పుకోవడం జరుగుతుంది: వారు పొడుగ్గా, ఎత్తుగా, బక్కచిక్కిన శరీరముతో, బలహీనంగా, ముఖముపై మాంసము తక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంటారు. ఉహద్ యుద్ధము సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెంపలో విరిగి పోయిన రక్షకకవచశిలలను దంతాలతో బయటికి లాగుతు ండగా అబూఉబైదహ్ రజి ముందటి రెండు దంతములు విరిగి పోయినవి. వారి రజి గడ్డము ఒత్తుగా ఉండేదికాదు. వారు గడ్డానికి రంగు వేసుకునేవారు.

(సీరతుస్సహాబ, సంపుటి 2, పుట 135, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్, కరాచి)

హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి అనేకముగా వివాహములు చేసుకున్నారు. కాని ఇద్దరు భార్యలకు మాత్రమే సంతానము కలిగినది. వారికి యజీద్ మరియు ఉమైర్ అనే పేర్లు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. (సేకరణ: రోషన్ సితారే, గులాం బారి సైఫ్, సంపుటి 2, పుట 41).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలో స్వర్గములో ప్రవేశించు శుభవార్త అందించిన పది మంది అనుచరులలో హజ్రత్ అబూఉబైదహ్ రజి కూడ ఒకరు. వీరిని అష్రహ్ ముబష్షిరహ్ అంటారు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 22, ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003).

ఖురైష్‌లోని మర్యాదస్తులు, సత్ప్రవర్తనులు, లజ్జ కలిగిన వారిలో హజ్రత్ అబూఉబైదహ్ రజి పరిగణించబడేవారు. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 3, పుట 477, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్, 2005).

హజ్రత్ అబూబకర్ రజి ప్రచారము వలన హజ్రత్ అబూఉబైదహ్ రజి ఇస్లాంను స్వీకరించారు. అప్పటి వరకు ముస్లిములు ఇంకా దారె అర్ఖమ్‌లో శరణము పొంద లేదు. అంతకు ముందే ఇస్లాంను స్వీకరించారు. ఇస్లాం స్వీకరించిన మొదటి తొమ్మిదవ వ్యక్తిగా హజ్రత్ అబూఉబైదహ్ రజిను పరిగణిస్తారు. (అష్రా, ముబష్షిరహ్, బషీర్ సాజిద్, పుట 798, అల్ బదర్, పబ్లికేషన్స్, ఉర్దు బాజార్, లాహోర్ 2000). (సేకరణ: సీరతుస్సహాబ, సంపుటి 2, పుట 124, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించారు. ప్రతి సమాజానికి ఒక న్యాసకుడుండును. నా సమాజానికి అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి న్యాసకుడు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్న బియు సల్లల్లాహు అలైహి వసల్లం, బాబ్ మనాకిబ్ అబీ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి, హదీస్ 3744).

సహీ బుఖారి, సహీ ముస్లిం కథనము ప్రకారము నజ్రాన్ ప్రజలు, సహీ ముస్లింలోని ఒక కథనము మేరకు యెమెన్ ప్రజలు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. మాకు ధర్మము నేర్పించుటకు ఒక వ్యక్తిని పంపించండి. మరొక కథనము ప్రకారము వారిట్లు వేడుకొన్నారు: మాతో ఒక న్యాసకున్ని పంపండి. అందుకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నారు: నేను తప్పక మీతో ఒక న్యాసకున్ని పంపుతాను. అతడు దాని హక్కును చెల్లించును. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి చెయ్యి పట్టుకొని, ఇట్లనిరి. హాజా అమీను హాజిహిల్ ఉమ్మతి అనగా, ఇతడు ఈ పక్షమునకు న్యాసకుడు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్న బియు సల్లల్లాహు అలైహి వసల్లం, బాబ్ మనాకిబ్ అబీ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి, హదీస్ 3744). (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిలు స్సహాబ, బాబ్ మిన్ ఫజాయిలు అబీ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి, హదీస్ 2419-2420).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించారు. అబూబకర్ రజి, ఉమర్ రజజి, అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి, ఉసైద్ బిన్ హుజైర్ రజి, సాబిత్ బిన్ ఖైస్ బిన్ జమాస్ రజి, ముఆజ్ బిన్ జబల్ రజి, ముఆజ్ బిన్ అమర్ బిన్ జమూహ్ రజిలు ఎంతో మంచి వ్యక్తులు. (జామిఅ, తిర్మిజీ, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ ముఆజ్ బిన్ జబల్ వ జైద్ బిన్ సాబిత్ రజి.... హదీస్ 3795) అనగా హుజూర్ (స) ఒక సందర్భములో వారిని ప్రశంసించారు. ఏదేని ఒక సమావేశములో వారిని ప్రశంసించ వచ్చును. ఆ విషయాన్ని హజ్రత్ అబూహురైరహ్ రజి ఒక ఉదాహరణగా ప్రస్తావించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తర్వాత ఎవరినైనా ఉత్తరాధికారిగా నియమించదలచినచో ఎవరిని నియమింతురని హజ్రత్ ఆయిషా రజిను ఒకసారి ప్రశ్నించగా, బదులుగా హజ్రత్ అబూబకర్ రజిను అని హజ్రత్ ఆయిషా రజి సమాధానమిచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి తర్వాత ఎవరిని? అని ప్రజలు మరల ప్రశ్నించగా, అందుకు హజ్రత్ ఉమర్ రజిను అని హజ్రత్ ఆయిషా రజి సమాధాన మిచ్చారు. హజ్రత్ ఉమర్ రజి తర్వాత ఎవరిని? అని మరల ప్రజలు ప్రశ్నించగా, అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిను అని హజ్రత్ ఆయిషా రజి సమాధాన మిచ్చారు. ఇది సహి ముస్లిం కథనము. (సహి ముస్లిం కితాబ్ ఫజాయిలుస్సహాబ, బాబ్ ఫజాయిలు అబూబకర్ సద్దీఖ్ రజి, హదీస్ 2385).

మరొక కథనములో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ అనుచరులలో అత్యంత ప్రసన్నులు ఎవరు? అని, హజ్రత్ ఆయిషా రజిను ఒకసారి అబ్దుల్లాహ్ బిన్ షఖీఖ్ ప్రశ్నించెను. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అని హజ్రత్ ఆయిషా రజి బదులిచ్చారు. హజ్రత్ అబూ బకర్ తర్వాత ఎవరు? అని అతడు మరల ప్రశ్నించగా, హజ్రత్ ఉమర్ రజి అని హజ్రత్ ఆయిషా రజి సమాధాన మిచ్చారు. హజ్రత్ ఉమర్ రజి తర్వాత ఎవరు? అని అతడు మరల ప్రశ్నించగా, హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి అని హజ్రత్ ఆయిషా రజి బదులిచ్చారు. వారి తర్వాత ఎవరని మరల అతడు ప్రశ్నించగా, అప్పుడు హజ్రత్ ఆయిషా రజి మౌనం దాల్చిరని కథకుడు తెలిపినాడు. (జామిఅ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూ బకర్ సిద్దీఖ్ రజి, హదీస్ సంఖ్య 3657).

సీరత్ ఖాతమున్నబియ్యీన్ (పుస్తకము)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారిట్లు వ్రాసారు: హజ్రత్ ఆయిషా రజి దృష్టిలో హజ్రత్ అబూఉబైదహ్‌కు ఎంతటి గౌరవ ప్రదమైన స్థానముండేదనగా హజ్రత్ ఉమర్ రజి మృతి చెందిన ప్పుడు ఒకవేళ హజ్రత్ అబూఉబైదహ్ రజి బ్రతికి వున్నచో వారే ఖలీఫాగా ఎన్నుకొనబడేవారు అని తెలిపారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ, పుట 123)

మరొక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ ఉమర్ రజి తమ చివరి క్షణాలలో ఇలా అన్నారు: ఒకవేళ నేటి వరకు హజ్రత్ అబూఉబైదహ్ రజి సజీవముగా వున్నచో నేను వారిని ఖలీఫాగా నియమించేవాడిని. ఒకవేళ నా సంరక్షకుడు నువ్వు అతనిని ఎందుకు నియమించావు? అని నన్ను ప్రశ్నించినచో నేనిట్లు బదులిచ్చేవాడిని, ఓ అల్లాహ్! నీ ప్రవక్త అతనిని తమ సమాజానికి న్యాసకుడని చెప్పుతుండగా నేను విన్నాను. అందుకే నేను అతనిని ఖలీఫాగా నియమించాను అని సమాధానం ఇచ్చేవాడిని. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 315, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2012).

హజ్రత్ అబూఉబైదహ్ రజి విశ్వాసమును ప్రకటించినప్పుడు వారిని వారి తండ్రి చాలా ఇబ్బందులకు గురి చేశాడు. వీరు ఎబిసీనియాకు వలసపోవు వారితో కలసి వలస పోయారు. హజ్రత్ అబూఉబైదహ్ రజి మదీనాకు ప్రస్థానం చేసినప్పుడు వారి రజిని చూసి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము ఆనందంతో కనిపించినది. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు ముందుకు వచ్చి వారి రజిను ఆలింగనము చేసుకున్నారు. అప్పుడు వారు రజి హజ్రత్ కుల్సూమ్ బిన్ హదమ్ రజి గృహములో బసచేశారు. ఉమ్మె కల్సూమ్ కాదు. హజ్రత్ కుల్సూమ్ బిన్ హదమ్ గృహములో బసచేశారు.

(రోషన్ సితారే, గులాం బారి సైఫ్ గారు, సంపుటి 2, పుట 11-12) ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్, 2012).

హజ్రత్ అబూఉబైదహ్ రజి సోదరత్వము గురించి అనేక రకాల కథనాలు లభిస్తాయి. కొన్ని కథనాల ప్రకారము హజ్రత్ అబూహుజైఫా స్వతంత్రత కల్పించిన బానిస హజ్రత్ సాలిమ్ రజితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరత్వము కుదిర్చినట్లు తెలుస్తుంది. మరికొందరి దృష్టిలో వారికి మరియు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమా రజిల మధ్య సోదరత్వంను కుదిర్చినట్లు తెలుస్తుంది. మరి కొన్ని కథనాల మేరకు హజ్రత్ సాద్ బిన్ మఆజ్ రజినకు సోదరలుగా చేశారని తెలుస్తుంది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012)(అల్ అసాబ ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 3, ఉట 476, ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్, 2005).

హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి బదర్, ఉహద్‌తో పాటు

ఇతర యుద్ధములన్నిటిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. ( అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్, 1990).

బదర్ యుద్ధము సందర్భమున హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి వయసు 41 సం॥లు వుండెను. ( అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్, 2012).

బదర్ యుద్ధము రోజున హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ముస్లిముల తరపున రణ రంగములో పాల్గొన్నారు. వారి తండ్రి అబ్దుల్లాహ్ అవిశ్వాసుల తరపున యుద్ధ మైదానములో పాల్గొనెను. యుద్ధంలో తండ్రి కుమారుడు ఎదురు పడ్డారు. యుద్ధములో కుమారుణ్ణి హతమార్చాలని తండ్రి ప్రయత్నించాడు. కాని హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి తప్పుకొంటూ మరొక వైపు వెళ్ళిపోయేవారు. అయినా కూడ తండ్రి వారిని వదిలి పెట్టలేదు. ఏదో ఒక రకంగా కుమారుణ్ణి హత్య చేయాలనే ప్రయత్నంలోనే ఉండెను. మధ్య మధ్యలో కుమారుడికి కూడ అవకాశము లభించింది. వారు కూడ అలా చేయవచ్చు. కాని తండ్రిని హత్య చేయకుండా తాను తప్పుకొనుటకే ప్రయత్నించారు. అయినా కూడ తండ్రి వెంబడించడం ఆపకపోవడంతో ఏకత్వ బంధము రక్త సంబంధమును జయించినది. అప్పుడు బంధుత్వము అడ్డురాలేదు. తనను హతమార్చాలని తన తండ్రి దృఢ నిశ్చయం చేసుకున్నాడని హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు తెలిసిన తర్వాత, అది కూడ కేవలం తాను దైవ ఏకత్వమును విశ్వసించినందుకే హతమార్చాలని నిర్ణయించున్నాడని తెలిసినప్పుడు దైవ ఏకత్వ బంధము రక్త సంబంధమును జయించినది. అబ్దుల్లాహ్ తన స్వంత కుమారుణ్ణి హత్య చేయాలనే లక్ష్యమును వీడనందున చివరికి తన కుమారుడైన హజ్రత్ అబూఉబైదహ్ రజి చేతిలో హతమయ్యెను. తప్పని పరిస్థితిలో అతణ్ణి హతమార్చవలసి వచ్చెను. (సీరతుస్సహాబ, సంపుటి 2, పుట 124, ప్రచురణ దారుల్ ఇషాఅత్, కరాచి).

ఉహద్ యుద్ధము రోజున అబ్దుల్లాహ్ బిన్ ఖమిఅ గట్టిగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక రాయితో కొట్టెను. తద్వారా హుజూర్ (స) పవిత్ర ముఖమునకు గాయమయ్యెను. అంతేగాకా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర దంతములు విరిగిపోయెను. అప్పుడు అతడు నేను ఇబ్నె ఖమిఅ అని గట్టి నినాదించెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ముఖము నుండి రక్తమును తూడ్చుకొంటూ అల్లాహ్ నిన్ను అవమానానికి గురి చేయుగాక! అనిరి. కథకుని ప్రకారము అనంతరం అల్లాహ్ తఆలా అతనిపై ఒక అడవి గొర్రెకు ఆధిక్యము నొసంగెను. అది అతణ్ణి కొమ్ములతో పొడిచి పొడిచి చంపి వేసెను. (అల్ ముఅజమిల్ కబీర్ లిత్త్రిబ్రాని, సంపుటి7, పుట 154, హదీస్ 7596, మక్తబ ఇబ్నే తైమీమ, ఖాహిర, 1994).

ఈ సంఘటన గురించి హజ్రత్ ఆయిషా రజి కథనము ఇట్లు గలదు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెల్పినారు: ఉహద్ యుద్ధము రోజున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై రాయి విసిరినప్పుడు అదెంత గట్టిగా తగిలినవనగా వారి రక్షణ కవచంలోని రెండు శిలలు విరిగి వారి పవిత్ర చెంపలకు గ్రుచ్చుకొనెను. మరల హజ్రత్ అబూబకర్ రజి ఇట్లన్నారు: ఈ దృశ్యమును చూసి నేను పరుగెత్తుకుంటూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళాను. కాని మరొక వ్యక్తి ఎగిరి గంతులేసినట్లు వేగంగా పరుగెత్తుకుంటూ వారి సల్లల్లాహు అలైహి వసల్లం వైపు వెళ్ళడము నేను చూశాను. అతనికి సంతోషకరమైన జీవితాన్ని ప్రసాదించమని నేను ప్రార్థన చేశాను. అనగా పరుగెత్తుకుంటు వచ్చిన ఆ వ్యక్తిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు, మాకు కూడ సంతోషము కలిగించునట్లుగా చేయుము అని దుఆ చేశారు. మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని చూడగా, అతడు హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి అని తెలిసింది. వారు నా కంటే ముందు చేరుకున్నారు. ఆపై నాతో ఓ అబూబకర్! నేను అల్లాహ్‌ను సాక్షిగా నిలుపుతు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము నుండి ఈ శిలలను తీసివేసే అవకాశము నాకివ్వమని అడిగారు. అనగా పవిత్ర చెంపలకు గ్రుచ్చుకున్న రక్షణ కవచపు శిలలను తీయుటకు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వారిని అలా చేయుటకు అనమతించారు. కావున హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి రక్షణ కవచపు రెండు శిలలోని ఒక దానిని తనన దంతములతో ఎంతో బలంగా భయటికి లాగాగా ఒక్కసారిగా వారు వెనుక వీపు మీద పడ్డారు. అవి అంత గట్టిగా లోనికి దిగి వుండెను. అప్పుడు వారి ఒక దంతము కూడ విరిగిపోయినది. అనంతరం వారు రెండవ శిలను కూడ దంతములతో పట్టుకొని అలాగే గట్టిగా బయటికి లాగారు. కావున వారి ముందటి రెండవ దంతము కూడ విరిగి పోయినది. ఉహద్ యుద్ధము రోజున ప్రజలు చెల్లాచెదురైనప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు తోడుగా నిలకడగా వున్నవారిలో హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ఒకరు. ( అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్, 1990).

జుల్ ఖాదహ్ 6 హిజ్రిలో హుదైబియహ్ శాంతి ఒప్పందము సందర్భమున వ్రాయబడిన శాంతి ఒప్పందమును రెండు ప్రతులుగా వ్రాసారు. సాక్షులుగా ఇరు పక్షముల నుండి అనేకులు సంతకములు చేశారు. ముస్లిముల తరపున సంతకములు చేసినవారిలో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ రజి, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ఉన్నారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 769)

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిను అనేక సరాయాలకు పంపించారు. సరాయా అనగా సరయ్యహ్‌కు బహువచనము. expenditions అంటారు. (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా పాల్గొనక ముస్లిములను పంపిన యుద్ధమును సరయ్యహ్ అంటారు.)

జుల్ ఖిస్స ప్రాంతములో యుద్ధము. ఈ యుద్ధమునకు రబీవుల్ ఆఖిర్ హిజ్రి ఏడవ సంవత్సరములో సైన్యమును పంపబడెను. దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు తమ రచన సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇట్లు వ్రాసిరి.

రబీవుల్ ఆఖిర్ నెలలో హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్ రజిను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జుల్ ఖిస్స ప్రాంతమునకు పంపారు. ఆ ప్రాంతం మదీనా నుండి 24 మైళ్ళ దూరంలో ఉండెను. అక్కడ ఆ కాలములో బనూ సాలబ ప్రజలు నివాసముండేవారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్ తమ పది మంది సహచరులతో రాత్రి పూట అక్కడికి చేరుకొని చూడగా ఆ తెగలోని వంద మంది యువకులు యుద్ధమునకు సిద్ధముగా ఉన్నారు. అనుచరుల సంఖ్య కంటే ఈ సైన్యము పది రెట్లు ఎక్కువగా వుండెను. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్ తక్షణమే ఈ సైన్యమునకు ఎదురుగా తమ సహచరులను నిలిపినారు. యుద్ధము చేయాలనే ఉద్దేశముతో వెళ్ళినచో ఈ తక్కువ సంఖ్యలో వెళ్ళేవారు కాదు. ఇరుపక్షముల మధ్య రాత్రి వేళలో విపరీతంగా బాణములతో యుద్ధం జరిగినది. అనంతరం అవిశ్వాసులు పట్టుమని 10 మంది ఉన్న అనుచరుల సైన్యముపై యుద్ధమునకు తలపడ్డారు. వారి సంఖ్య చాలా అధికముగా ఉండెను, కావున చూస్తుండగానే ఈ ఇస్లాం అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. అనగా అమరులైనారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్ రజి సహచరులందరు అమరులైనారు. కాని హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్ రజి ప్రాణాలతో బయట పడ్డారు. ఎందుకనగా అవిశ్వాసులు వీరిని కూడ ఇతరుల వలె మృతిచెందారని భావించి వదిలి పెట్టారు. వారి వస్త్రములను వారి శరీరాల నుండి విప్పుకొని తీసుకెళ్ళారు. బహుశా హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్ రజి కూడ అక్కడే పడి ఉంటే మృతి చెందేవారు. కాని దైవికముగా మరొక ముస్లిం అక్కడి నుండి వెళ్ళుతూ అతడు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్ రజిను గుర్తు పట్టి వారిని తీసుకొని మదీనాకు చేరుకున్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయములు తెలిసినప్పుడు ఖురైష్‌లో పెద్ద గొప్ప అనుచరులుగా

పరిగణించబడే హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిను హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమహ్‌రజికు ప్రతీకారము తీర్చుకొనుటకు జుల్ ఖిస్స ప్రాంతమునకు పంపారు. ఇంతలోనే బనూ సాలబహ్ ప్రజలు మదీనా చుట్టు వున్న గ్రామాలపై దాడి చేయుటకు సన్నాహాలు చేస్తున్నారనే విషయము తెలిసినందున హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ నాయకత్వములో చురుకైన 40 మంది సైనికులను బనూ సఅలబహ్ ప్రజల వైపు పంపారు. ఈ బృందం రాత్రికి రాత్రి ప్రయాణము చేసి ఉదయం వరకు అక్కడికి చేరుకోవాలని ఆదేశించబడింది. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ఆదేశానుసారము రాత్రికి రాత్రి ప్రయాణము చేసి ఉదయం నమాజ్ సమయానికి అక్కడికి చేరుకొన్నారు. ఈ ఊహించని దాడిని కొంత మేరకు ఎదురించిన అవిశ్వాసులు అక్కడి నుండి పారిపోయి, సమీప పర్వతములలో దాక్కొన్నారు. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి శత్రు సైనికుల సామాగ్రిని వశపరచుకొని తిరిగి మదీనాకు వచ్చేసారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 668).

హింసకు ప్రతీకారంగా లేదా శిక్షించుటకు ఈ దాడి చేయబడెను.

మరో సరయ్యహ్ అనగా యుద్ధము పేరు జాతుస్సలాసిల్. (సలాసల్ అనగా గొలుసులు) ఈ యుద్ధమును జాతుస్సలాసిల్ అనే పేరు రావడానికి గల కారణం, తాము సంయుక్తంగా యుద్ధము చేయాలని, తమలో ఏ ఒక్కరు కూడ పారిపోకూడదని శత్రువులు తమను తాము గొలుసులతో బంధించుకొని యుద్ధంలో పాల్గొన్నారు. తద్వారా వారు ఒక వరసలో నిలబడగలుగుదురు లేదా ఎలా వరుసలు ఏర్పడినను పారిపోకూడదని నిర్ణయించుకొన్నారు. దీనికి మరో కారణమేమనగా ఆ ప్రాంతములో అస్సలాసిల్ నామము గల ఒక చెలిమ వుండెను. కొందరి దృష్టిలో 8 హిజ్రి లేదా 7 హిజ్రిలో బనూఖజాఅహ్ ప్రజలు మదీనాపై దాడి చేయుటకు పన్నాహాలు పన్నుతున్నారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారము అందినది. ఈ యుద్ధము కొరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజితో పాటు మూడు వందల మంది ముహాజిర్ మరియు అన్సార్ సైనికులను పంపారు. వీరి వద్ద 30 గుర్రాలు మాత్రమే ఉండెను. ఈ ప్రాంతము మదీనా నుండి పది రోజుల ప్రయాణ దూరములో వుండెను. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి బనూ ఖజాఅహ్ చేరుకొని శత్రువుల సంఖ్య చాలా ఎక్కువున్నందున మరింత సహాయముగా కొందరు సైనికులను పంపవలెనని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు సందేశము పంపారు. సందేశము అందగానే హుజూర్ (స) సల్లల్లాహు అలైహి వసల్లం మరో రెండు వందల మంది ముహాజిర్ మరియు అన్సార్‌లతో కూడిన సైన్యమును హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి నాయకత్వములో సహాయము కొరకు పంపారు. ఆపై మీరు వెళ్ళి అమర్‌తో కలిసిపోండి, విభేదములకు పాల్పడకూదని ఆదేశించారు. అనగా ఏ నిర్ణయము తీసుకున్నా ఐకమత్యముగా తీసుకోవలెను. ఈ సైన్యము హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి వద్దకు చేరుకోగానే మొత్తం సైన్యానికి ఎవరు నాయకత్వం వహించాలనే ప్రశ్న తలెత్తినది. అబూ ఉబైదహ్ రజి తమ స్థాయిని బట్టి నాయకత్వానికి అర్హులైనను నేనే మొత్తం సైన్యానికి నాయకత్వము వహిస్తానని అమర్ బిన్ ఆస్ రజి పట్టుబట్టగా హజ్రత్ అబూఉబూదహ్ రజి సంతోషముగా వారి నాయకత్వమును అంగీకరించిరి. ఎందుకనగా విభేదమునకు పాల్పడకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. కావున వారి నాయకత్వములోనే శత్రువులు ఓటమికి గురయ్యేంత వరకు ఎంతో ధైర్యముతో శత్రువులకు విరుద్ధముగా పోరాడారు. విజయము చేకూరిన తర్వాత మదీనా తిరిగి వచ్చినప్పుడు హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి విధేయత పరిస్థితి విన్నప్పుడు హుజూరు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నారు: రహిమ ఉల్లాహు అబా ఉబైదహ్ అనగా అబూఉబైదహ్‌ను అల్లాహ్ కరుణించుగాక!. అతడు ఎంతో విధేయత పూరిత ప్రామాణికమును ప్రదర్శించెను. (రహ్మతే దారైన్‌కే సౌ షిదాయి, తలబే హాష్మి, పుట 33, అల్ బదర్ పబ్లికేషన్, ఉర్దు బాజార్, లాహోర్, 2003) (షరహ్ జర్కాని, సంపుటి 2, పుట 357- 360, సరియా జాతుల్ అస్సలాసీల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).

అనంతరం సరయ్యహ్ సైఫుల్ బహ్ర్. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా పాల్గొనని యుద్ధములను సరయ్యహ్ అంటారు. ఈ సైన్యము హిజ్రి 8వ సం॥లో సముద్ర తీరము వైపు ప్రయాణమైనది. ఆ ప్రాంతంలో బనూ జుహైనహ్ అనే తెగవారు నివాసమున్నారు. ఈ యుద్ధమును జైషుల్ ఖబత్ అని కూడ అంటారు. ఈ పేరుకు గల కారణమేమనగా ఆహార కొరత వలన ఖబత్ అనే నామము గల ఆకులను తినవలసి వచ్చింది. మరొక అర్థము ఆకులను దులుపుట. ఈ యుద్ధము గురించి ప్రస్తావన సహీ బుఖారిలో గలదు. దీనిని హజ్రత్ జాబిర్ రజి ఇట్లు తెలిపారు. మూడు వందల సైనికులతో కూడిన మా సైన్యమును మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపారు. మాకు సైన్యాధికారిగా అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి వ్యవహరించారు. ఖురైష్‌ల వ్యాపార బృందములపై నిఘా పెట్టడం కోసమే మేము వచ్చాము, కాని యుద్ధము చేయాలనే సంకల్పముతో రాలేదు. కేవలం వ్యాపార బృందముపై నిఘా పెట్టడమే మా పని. మేము సముద్ర తీరాన 15 రోజులు బస చేశాము. మాకు ఆకలి వేసింది. తుదకు మేము ఆకులు తిన్నాము. కొన్ని సైన్యములు యుద్ధము చేసే ఉద్దేశముతో కాక ఇతరత్రా అవసరాలకు కొరకే వేళ్ళేవి. అలాంటప్పుడు అనుకోకుండా యుద్ధమునకు తలపడవలసి వచ్చేది. అందుకే ఈ రెండు కారణాల వలన వీటిని సరయ్యహ్ అంటారు. వీటిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొనకపోయేవారు. మొత్తానికి మరల వారు ఇలా తెలిపారు: మేము ఆకులు తిన్నందున ఈ యుద్ధమును జైషుల్ ఖబత్ అని పేరు వచ్చింది. ఇంతలోనే సముద్రము మా కొరకు అంబర్ నామము గల ఒక చేపను మా కొరకు బయట పడవేసింది. అనగా ఒక చనిపోయిన చేప సముద్రము నుండి బయటకు కొట్టుక వచ్చింది. అది నీటి నుండి బయటికి వచ్చి భూమ్మీద నీళ్ళు లేక చనిపోయినది. లేదా చనిపోయే వచ్చి ఉండవచ్చును. అది చాలా పెద్ద చేప అయినందున దాని మాంసమును మేము 15 రోజులు తిన్నాము. దాని కొవ్వును మేము శరీరమునకు రాసుకునే వారము. కావున మేము పూర్వ వైభవికులుగా ఆరోగ్యవంతులమైనాము. అబూఉబైదహ్ రజి దాని ప్రక్కటెముకలలోని ఒక ఎముకను తీసుకొని, దానిని నిలబెట్టారు. ఆపై మాలో అందరి కంటే పొడుగున్న ఉన్న వ్యక్తిని పిలిపించు కున్నారు. మరొక సారి సుఫ్యాన్ బిన్ ఉయెయాహ్ తన కథనములో ఇట్లు తెలిపెను. వారు దాని ప్రక్కటెముకలలోని ఒక ఎముకను తీసుకొని దానిని నిలబెట్టారు. అనంతరం ఒంటెపై కూర్చొని వున్న ఒక వ్యక్తికి చెప్పగా అతడు దాని క్రింది నుండి దాటి పోయెను. ఇంకా హజ్రత్ జాబిర్ రజి ఇట్లు ఉల్లేఖించారు. సైన్యములో వున్న ఒక వ్యక్తి సైనికుల కొరకు మూడు రోజులు మూడు మూడు ఒంటలెను వధించెను. తర్వాత హజ్రత్ ఉబైదహ్ రజి అతనిని నిలువరించారు. అబూ సాలిహ్ జక్వాన్ మాకు ఇట్లు చెప్పెనని అమర్ బిన్ దీనార్ రజి తెలిపిరి. ఖైస్ బిన్ సాద్ తన తండ్రితో ఇట్లన్నారు. నేను కూడ ఆ సైన్యములోని పాల్గొన్నాను. మాకు ఆకలి వేసినప్పుడు ఒంటెను విధించుకోండని అబూ ఉబైదహ్ రజి చెప్పారు. కావున నేను ఒంటెను వధించించాను. మరల మాకు ఆకలి వేయగా, ఒంటెను విధించుకోండని అబూ ఉబైదహ్ రజి చెప్పారు. కావున నేను మరో ఒంటెను వధించాను. మరల మరల మాకు ఆకలి వేసింది. ఒంటెను విధించుకోండని అబూ ఉబైదహ్ రజి చెప్పారు. సవారీ కొరకు ఉపయోగపడుతున్న ఒంటెలనే వదించి ఆకలి తీర్చుకోవలసి వస్తుండెను. కావున ఇకపై ఒంటెలను వధించకూడదని మమ్ములను ఆదేశించారు.

మరొక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇట్లు ఉల్లేఖించారు. జైషుల్ ఖబత్ సైన్యములో మేము బయలు దేరాము. హజ్రత్ అబూ ఉబైదహ్ రజిను మాకు నాయకునిగా నియమించడం జరిగింది. మాకు తీవ్రమైన ఆకలి కలిగెను. అప్పుడు సముద్రము ఒక మృతి చెందిన చేపను బయట పడేసెను. సజీవముగా లేకుండెను. మరణించిన తర్వాతనే వచ్చెను. మేము అటువంటి చేపను ఎన్నడు చూడలేదు. చాలా పెద్ద చేప అది. దాని రూపుల రేఖలు చెప్పిన విషయములను చూసినచో అది వేల్

చేప కావచ్చునని తెలుస్తుంది. దానిని అంబర్ అని కూడ అంటారు. మేము దాని మాంసమును 15 రోజులు తిన్నాము. అనంతరం హజ్రత్ అబూ ఉబైదహ్ రజి దాని ఎముకలలోని ఒక ఎముకను తీసుకొని నిలబెట్టగా, ఒకసవారీ ఎక్కిన వ్యక్తి దాని క్రింది నుండి వెళ్ళిపోయెను. నేను జాబిర్‌తో విన్నానని అబూజుబైర్ రజి నాతో ఇట్లు అన్నారని ఇబ్నె జరీహ్ తెలిపెను. చేపను తినండి, ఇది మృతి చెందినను దీనిని తినుటలో మీకు ఎలాంటి అభ్యంతరము లేదని హజ్రత్ అబూఉబైదహ్ రజి చెప్పారు. ఈ విధంగా ఒక చనిపోయిన చేప వచ్చెను, మాకు అవసరమున్నందున దానిని మేము తింటూ వున్నామనే విషయమును మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రస్తావించితిమి. వారిట్లనిరి. అల్లాహ్ తఆలా ప్రసాదించిన ఆహారమును తినండి. మీ పరిస్థితిని చూచి అల్లాహ్ తఆలా దానిని మీ కొరకు పంపినందున మీరు తిన్నారు. కావున ఎలాంటి అభ్యంతరము లేదు. ఇంకా ఏమైనా మిగిలి వున్నచో మాకు కూడ తినిపించండి. దానిలోని కొంత భాగము ఎవరో ఒకరు వారికి అందించగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దానిని తిన్నారు.(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వా సైఫుల్ బహర్, హదీస్ 4361–4362 ). వారు తిరిగి వస్తూ వస్తూ దానిలోని మిగిలిన కొంత మాంసమును తీసుకొని వచ్చారు. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మాంసంను తిన్నారు.

హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలి ఉల్లాహ్ షా గారు సీఫుల్ బహర్ యుద్ధంను గూర్చి ఈ విధముగా వ్రాసారు: తమ విశ్లేషణలో సైఫుల్ బహర్‌ను అనగా దీనినే ఖబ్త్ యుద్ధం అని కూడ అంటారు. పై యుద్ధాల పట్టికలోనే ఈ యుద్ధంను గూర్చి కూడ గలదు. వాస్తవానికి ప్రత్యేకించి ఒకరితో యుద్ధం చేయడం ఈ యుద్ధ లక్ష్యం కాదు. ఈ సైనిక బృందాన్ని కేవలం వ్యాపార బృందాన్ని కాపాడడం కోసమే ప్రత్యేకించి పంపించడం జరిగింది. ఇబ్నే సఅద్ ప్రకారం ఈ బృందంలో అన్సార్‌లు, ముహాజిర్లు కలపి మొత్తం 300 మంది సైనికులు గలరు. ఈ బృందానికి అబూ ఉబేదహ్ బిన్ జర్రహ్ రజి నాయకత్వం వహించారు. ఈ యుద్ధం సీఫుల్ బహర్ పేరుతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సైనిక బృందాన్ని పంపించుటకు గల కారణం రక్షణ కోసం ఒక పటాలమును ఏర్పాటు చేయడం. ఎవరిని కాపాడాలనే విషయం ముందు తెలుస్తుంది. సీఫ్ అనగా ఒడ్డు అని అర్థం. ఇబ్నే సఅద్ సిరయతుల్ ఖబ్త్ శీర్షికతో సంక్షిప్తముగా దీనిని గూర్చి తెలిపారు. ఖబ్త్ అనగా చెట్టు ఆకు అని అర్థం. తీసుకపోయిన వంట సామాగ్రి పూర్తిగా అయిపోయినందున సైనికులకు చెట్ల ఆకులను తినే పరిస్థితి ఎదురైనది. ఇబ్నే సఅద్ హిజ్రి 8వ సంవత్సరము రజబ్ మాసం అని పేర్కొనడం జరిగింది. ఇది సులహ్ హుదేబియా కాలం. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు చూపుతో ఈ జాగ్రతలు తీసుకోవడం జరిగింది. ముందు జాగ్రతగానే ఈ సైనిక బృందాన్ని సీఫుల్ బహర్ ప్రాంతానికి పంపించారు. అక్కడ ఒక పటాలమును ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా సిరియా నుండి వచ్చే ఖురైష్‌ల వ్యాపారం బృందం ఎలాంటి ఆవాంచనీయ చర్యలకు పాల్పడకుండా ఈ బృందం అడ్డుకుంటుంది అనేది లక్ష్యం. సిరియా నుండి ఒక వ్యాపార బృందం వస్తుంది. ఎలాంటి అవాంచనీయ చర్యలు జరుగకుండా చూసుకోవడం, మరియు చేసుకున్న ఒప్పందానికి భిన్నముగా నడుచుకుంటున్నారని ఖురైష్‌లకు ఎలాంటి సాకు దొరకుండ చూసుకోవడం కోసం ఏర్పాటు చేశారు. హుదేబియా ఒప్పందం జరిగిపోయింది. కావున అక్కడ ఏ మాత్రం అవాంచనీయ చర్యలు చోటు చేసుకున్న చూడండి ముసల్మానులు మాపై దాడులు చేశారు, కావున చేసుకున్న హుదేబియా ఒప్పందంను రద్దు చేస్తున్నాము అని కారణంను ఖురైష్‌లు చూపే అవకాశం గలదు. అందుకే వారికి ఎలాంటి సాకు దొరక కుండా ముందు జాగ్రతగా ఈ బృందాన్ని పంపించడం జరిగింది. అలా అక్కడ ఒక పటాలమును ఏర్పాటు చేయడం వలన ఖురైష్‌ల బృందానికి రక్షణ లభిస్తుంది. మరల ఇలా వ్రాసారు: ఇబ్నే సఅద్ ప్రకారం ఈ ప్రాంతం మదీనా నుండి 5 రోజుల ప్రయాణపు దూరంలో గలదు. (సేకరణ: సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వా సీఫుల్ బహోర్, సంపుటి 9, పుట 239, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా).

మొత్తానికి ఈ బృందాన్ని యుద్ధం కోసం కాకుండా కేవలం అవిశ్వాసుల రక్షణ కోసం పంపించడం జరిగింది. నేను ముందుగా తెల్పినట్లుగా ఇది శాంతి స్థాపనకు చేసిన ప్రయత్నం. ఒప్పందం చేసుకున్న తరువాత శత్రువులను కూడ కాపాడడం, ఒప్పందంను రద్దు చేయడానికి వారికి ఎలాంటి అవకాశంను కల్పించకపోవడం గొప్ప కార్యదక్షత. కాని దేవుడు మరొకటి ఆకాంక్షించాడు. ఒప్పందంను అవిశ్వాసులే ఉల్లంఘించారు, ఫలితముగా మక్కా విజయం సాధ్యమైనది.

హజ్రత్ అబూహురైరహ్‌రజి ఇలా తెల్పినారు: మక్కా విజయం పొందిన రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నగరంలోకి ప్రవేశించారు. హజ్రత్ జుబైర్ రజిను సైన్యానికి ఒకవైపు, హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను సైన్యానికి రెండవ వైపు నియమించడం జరిగింది. హజ్రత్ అబూఉబైదహ్ రజిను కాలినడక సైన్యానికి మరియు లోయ మధ్యలో ఉన్న సైన్యానికి నాయకుడిగా నియమించారు. (సహి ముస్లిం, కితాబుల్ జిహాద్, బాబ్ ఫతహ్ మక్కా, హదీస్ 1780).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జిజియా పన్ను నిబంధనతో బహ్‌రైన్ వాసులతో ఒప్పందం చేసుకున్నారు. వారిపై హజ్రత్ అలా బిన్ హజ్రమి రజిను అమీర్‌గా నియమించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉబైదహ్ రజిను జిజియా పన్నును వసూలు చేసుకొని రావడం కోసం పంపించగా, హజ్రత్ అబూ ఉబైదహ్ రజి పన్నులు వసూలు చేసుకొని తిరిగి వచ్చారు. వారు తిరిగి వచ్చిన విషయం తెలియగానే ప్రజలందరు ఉదయం ఫజర్ నమాజ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుకాలే చదువారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించిన తరువాత వెనుకకు తిరిగి వారిని చూసి చిరునవ్వు నవ్వారు. అబూ ఉబైదహ్ మీ కోసం ఏదో తీసుకవచ్చారనే విషయం బహుశా మీకు కూడ తెలిసింది అనుకుంటా అని వారితో అన్నారు. అందుకు ప్రజలు అవును, ఓ రసూలుల్లాహ్! అని సమాధానం ఇచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంతోషించుము!, మీ కొరకు లాభదాయకమైన దానిపై నమ్మకంను పెట్టుకొనుము. మీ అవసరాలను చూసి నేను భయపడడం లేదు, కాని మీకు ప్రపంచాన్ని అప్పగించినప్పుడు ఎక్కడ ఈర్ష్య పడుతారో అని భయపడు తున్నాను, అనగా ప్రాపంచిక అధికారాలు, సౌకర్యాలు మీకు అందించ బడినప్పుడు మీరెక్కడ పరస్పరం అసూయ, ద్వేషాలకు అలవాటు పడుతారో, ఫలితముగా ఎక్కడ నాశనమై పోతారో అని భయపడుతున్నాను అని అన్నారు. ఈ హెచ్చరికను ఎల్లప్పుడు ముందు ఉంచుకోవాలి. ఈ హెచ్చరికను పట్టించుకోక పోవడం వలనే నేడు ముసల్మానులలో అధికులకు ధనం లభించగానే వారిలో ఈర్ష్య, రాగ ద్వేషాలు కూడ పెరిగిపోతూ ఉండడాన్ని సహజంగా మనం చూస్తూనే ఉంటాము. ఇందులో మన ముస్లిం రాజకీయ

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

నాయకులు కూడ ఉన్నారు. వారికి చాలా ఎక్కువగా ప్రాపంచిక అత్యాశ గలదు. దేవుని నామ స్మరణం చేస్తుంటారు కాని ప్రాపంచిక సిరిసంపదలకే అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు. కావున మనం కూడ మన స్థితి గతులను ఈ కోణంలో ఎల్లప్పుడు పరీక్షిస్తూనే ఉండాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం మనకు కావలసినంత ధనం లభిస్తుంది, కాని ఆ ధనం వలన మనం మన ధార్మికతను మర్చిపోకూడదు.

హిజ్రి 10వ సంవత్సరము హజ్జతుల్ విదా సందర్భములో కూడ హజ్రత్ అబూ ఉబైదహ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి హజ్ యాత్ర చేశారు. (అష్రా ముబష్షిరహ్, బషీర్ సాజిద్, పుట 801, అల్ బదర్, పబ్లికేషన్స్, ఉర్దు బాజార్, లాహోర్, 2000).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాధి పటిష్టముగా కట్టించాలా లేదా తాత్కాలికముగా కట్టించాలా అనే విషయంపై చర్చ జరిగింది. ఈ క్రమంలో హజ్రత్ అబ్బాస్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరియు హజ్రత్ అబూ తల్హా రజిను పిలిపించుకొని వచ్చుటకు ఒక్కొక్క వ్యక్తిని పంపించారు. వారిలో ముందు వచ్చిన వారే సమాధిని ఎలా కట్టాలి? అనే విషయాన్ని తెలియ పర్చుతారని తీర్మాణించుకున్నారు. హజ్రత్ అబూఉబైదహ్ రజి మక్కా ప్రజల ఆచారం మేరకు తాత్కాలిక సమాధి కట్టేవారు, కాని హజ్రత్ అబూ తల్హా మాత్రం మదీనా ప్రజల ఆచారం మేరకు పటిష్టమైన సమాధిని కట్టేవారు. కావున ఈ క్రమంలో హజ్రత్ అబూ తల్హా వద్దకు పంపిన వ్యక్తికి అబూ తల్హా దొరికినాడు కాని హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వద్దకు పంపిన వ్యక్తికి అబూ ఉబైదహ్ రజి గారు దొరకలేదు. కావున అబూ తల్హా రజి అక్కడికి చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఒక పటిష్టమైన సమాధిని నిర్మించారు. (సీరత్ ఇబ్నే హష్షామ్, సంపుటి 2, పుట 663, హాఫరుల్ ఖబర్, ప్రచురణ ముస్తఫా, బాబి అల్ హుబ్లి వ అవ్‌లాదహు, మిసర్, 1955).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన వెంటనే అన్సార్ మరియు ముహాజిర్ల మధ్యన ఖిలాఫత్ విషయంలో ఏర్పడినటువంటి విభేదాలను గూర్చి సహి బుఖారిలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని గతంలో కూడ ఒక అనుచరుడి ప్రస్తావనలో ప్రస్తావించడం జరిగింది. కాని ఇక్కడ కూడ హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో ముడిపడి యున్న ప్రస్తావనను కూడ ప్రస్తావించెదను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన వెంటనే అన్సార్లు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి ఇంట్లో ఏకమయ్యారు. ఆపై వారు ఒక నాయకుడు మాలో నుండి ఒక నాయకుడు మీలో నుండి అనగా ముహాజిర్ల నుండి ఎన్నుకోబడాలి అని సూచించారు. వారి వైపు హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రహ్ రజి వెళ్ళినారు. హజ్రత్ ఉమర్ రజి ఏదో మాట్లాడుటకు ప్రయత్నించగా హజ్రత్ అబూబకర్ రజి వారిని మాట్లాడకుండ వారించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెల్పినారు. ఆ సమయంలో నేను మాట్లాడడానికి ఎందుకు ప్రయత్నించాననగా ఆ సందర్భమును గూర్చి నేనొక ఉపన్యాసంను తయారు చేసుకున్నాను. ఆ ఉపన్యాసం చాలా బాగుంది. బహుశా హజ్రత్ అబూబకర్ రజి అంత గొప్పగా మాట్లాడలేక పోవచ్చును అని భయపడ్డాను. కాని హజ్రత్ అబూబకర్ రజి చేసిన ఉపన్యాసం ఎంతో మధురముగా గొప్పగా అన్ని ఉపన్యాసముల కంటే ఉత్తమముగా ఉన్నది. ఆ ఉపన్యాసంలోనే అబూబకర్ రజి ఇలా తెల్పినారు:

| **ఇమామ్ వాఖ్యములు** | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

ముహాజిర్లమైన మేము నాయకులుగా ఉంటాము, అన్సార్లైన మీరు మంత్రులుగా ఉండగలరు. అందుకు అన్సార్లలో నుండి హజ్రత్ అబూ హబ్బాబ్ బిన్ మున్జిర్ రజి అలా ఎన్నడు జరుగదు, దేవుని ప్రమాణం ఇలా మేము జరుగనివ్వము అని వ్యతిరేకిస్తూ, ఒక నాయకుడు మాలో నుండి మరొక నాయకుడు మీలో నుండి ఎన్నుకోబడాలి అని కోరుకున్నారు. మరల హజ్రత్ అబూబకర్ రజి మేము నాయకులుగా కొనసాగుతాము, మీరు మంత్రులుగా కోనసాగండి. ఎందుకనగా ఖురైష్‌లు వంశ పారపర్యముగా మొత్తం అరబ్ జాతిలోనే అత్యున్నత స్థాయి గలవారు. పైగా పూర్వీకులు. హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ అబూఉబైదహ్ బిన్ జర్రహ్ రజిల పేర్లను హజ్రత్ అబూబకర్ రజి ప్రస్తావించారు. అనగా ఉమర్ రజిను లేదా అబూ ఉబైదహ్ రజిలో ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవాలని ప్రస్తావించడం జరిగింది. కాని హజ్రత్ ఉమర్ రజి మాత్రం హజ్రత్ అబూబకర్ రజితో మేము మీ బైఅత్ చేస్తాము. ఎందునగా మీరు మా నాయకులు. మా అందరిలో కన్న ఉత్తములు. మా అందరి కన్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మీరు చాలా ప్రియమైన వారు అని తెలిపారు. ఈ విషయాన్ని తెల్పి హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజి చేతిని పట్టుకొని వారి బైఅత్ చేశారు. ఆ తరువాత ప్రజలు కూడ హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేశారు.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్‌హాబున్నబియు (స), బాబ్ ఖౌలున్నబియు (స) లౌ కుంత ముత్తఖిజ ఖలీలన్, హదీస్ 3668).

మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి దృష్టిలో హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరహ్ రజి గారి స్థాయి ఖిలాఫత్ స్థాయికి తగినట్లుగా గలదు. గతంలో ప్రస్తావించిన విధముగానే హజ్రత్ ఉమర్ రజి కూడ ఒక సందర్భములో ఒకవేళ హజ్రత్ అబూఉబైదహ్‌రజి ప్రాణాలతో ఉన్నచో ఖిలాఫత్ కొరకు వారినే ప్రకటించేవాడిని అని తెల్పినారు. ఎందుకనగా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాజానికి మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాక్కులను పూర్తి అనుకూలముగా ఉన్నారు. వాక్కు కాదు ఆదేశాలకు అనుగుణముగా ఉండేవారు. ఖిలాఫత్‌ను గూర్చి చర్చ జరిగినప్పుడు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అన్సార్లను ఉద్దేశిస్తూ ఈ విధముగా అన్నారు: ఓ అన్సార్లారా! మీరు అందరి కంటే ముందుగా సహాయంను అందించిన వారు, కావున నేడు మీరు పొరపాటున కూడ అందరి కంటే ముందుగానే విభేదించువారిగా మారకండి. (సీరతుస్సహాబ, షా ముఅయినొద్దిన్ నద్వి, సంపుటి 2, పుట 126-127, దారుల్ ఇషాఅత్, ఉర్దు బాజార్, కరాచి, పాకిస్తాన్).

హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ బాధ్యతలు స్వీకరించిన తరువాత వారు బైతుల్ మాల్ బాధ్యతలను హజ్రత్ అబూ ఉబైదహ్ రజి గారికే అప్పగించారు. హిజ్రి 13వ సంవత్సరము హజ్రత్ అబూబకర్ రజి గారు వారిని సిరియా యుద్ధం కొరకు సైన్యాధక్ష్య బాధ్యతలను అప్పగించి, యుద్ధానికి పంపారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్‌ను అధిష్టించిన తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను సైన్యాధ్యక్ష బాధ్యతల నుండి తొలిగించి, ఆ బాధ్యతలను హజ్రత్ అబూ ఉబైదహ్ రజికే అప్పగించారు. (సేర్ ఆలాముల్ నబ్లా, సంపుటి 1, పుట 15, అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, ప్రచురణ దారుల్ రిసాల, అల్ ఆలమియా దమిష్కస్, 2014).

సిరియ విజయమును గూర్చి ఈ విధముగా తెలుపబడింది. హిజ్రి 13వ సంవత్సరమున రోమన్‌లపై నలువైపుల నుండి సైనిక దాడులు చేయుటకు సైన్యాన్ని సిద్ధం చేసుకున్నారు. ఆ సైనిక బృందాలలో ఒక బృందానికి హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ సైన్యాధ్యక్షుడిగా కొనసాగారు, అబూసుఫ్యాన్ కుమారుని పేరు కూడ యజీద్‌యే. కాని వీరు మాత్రం అర్దాన్ ప్రాంతంపై దాడి చేసి, అర్దాన్ అన్యారాధులతో పోరాడుతూ వీరు వీరమరణం పొందారు. రెండవ సైన్యానికి హజ్రత్ షర్‌హబీల్ బిన్ హస్నా నాయకత్వం వహించారు. ఈ సైన్యం బల్ఖా ప్రాంతం నుండి దాడికి దిగింది. మూడవ సైన్యానికి హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి గారు నాయకత్వం వహించారు. వీరు ఫలస్తీన్ మీదుగా

సిరియాపై దాడి చేశారు. నాలుగవ సైనిక బృందానికి హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి నాయకత్వం వహించారు. వీరు హమ్స్ వైపు నుండి సిరియాపై దాడి చేశారు. ఈ నాలుగు సైన్యాలు ఒకే చోట కలిసినప్పుడు అందరికి సైన్యాధక్షులుగా హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ కొనసాగుతారని హజ్రత్ అబూబకర్ రజి ముందే తెల్పినారు. ప్రతి సైన్యంలో నాలుగు వేల మంది సైనికులు ఉన్నారు. కాని అబూ ఉబైదహ్ రజి గారి సైన్యంలో మాత్రం 8 వేల మంది సైనికులు ఉన్నారు. సైన్యం యుద్ధానికి బయలు దేరగా హజ్రత్ అబూబకర్ రజి సైన్యాధక్షులను ఉద్దేశిస్తూ ఈ విధముగా ఉపన్యసించారు: చూడండి, స్వయముగా మీరు మీపై ఇబ్బందిని సృష్టించుకోవద్దు, మీ తోటి సైనికులకు ఎలాంటి ఇబ్బందిని కల్గించకూడదు. మీ జాతి వారిపై, మీ మిత్రులపై అసహనాన్ని ప్రదర్శించకుము. వారితో సలహాలు సంప్రదింపులు జరపండి, న్యాయబద్ధముగా వ్యవహరించండి. దౌర్జన్యం, దుష్టత్వంలకు పూర్తిగా దూరముండండి. ఎందుకనగా దుష్టులు ఎన్నడు విజయాన్ని సాధించలేరు, సఫలీకృతులు కాలేరు. దౌర్జన్యం చేయువారు ఎన్నడు సఫలీకృతులు కాలేరు. శత్రువులతో మీరు యుద్ధం చేయునప్పుడు వెనుకడగు వేయకూడదు. ఆ రోజు ఎవరైతే వెనుకడుగు వేయుదురో వారిపై దైవాగ్రహం కురియునని, పైగా అతని నివాసం నరకం అని అల్లాహ్ తెల్పినాడు. ఆఁ ఎవరైతే యుద్ధం చేయడం కోసం తన చోటును మార్చుతారో, లేక తమ మిత్రులను సంప్రదించుటకు తన స్థానం నుండి కదులుతాడో అతనిపై ఎలాంటి ఆగ్రహం కురవదు. పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్‌ఫాల్ అధ్యాయములోని 17వ సూక్తిలో ఈ విషయాన్ని తెలుపడం జరిగింది. ఒకవేళ మీరు శత్రువులపై ఆధిక్యతను సాధించినచో పిల్లలను, మహిళలను, వృద్ధులను, మూగ జీవులను హత మార్చకూడదు, చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించకూడదు. ఒప్పందం చేసుకొని మరల మీరే దానిని రద్దు చేసుకోకూడదు.

హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అందరి కంటే ముందుగా సిరియాలోని మాఅబ్ ప్రాంతాన్ని జయించారు. అక్కడి ప్రజలు పన్నులు చెల్లించు నిబంధనతో శాంతి ఒప్పందం చేసుకున్నారు. ఆ తరువాత వారు అక్కడి నుండి జాజియా వైపు ప్రయాణించారు, అక్కడికి చేరుకోగా రోమన్‌ల ఒక పెద్ద సైన్యం యుద్ధానికి సిద్ధముగా ఉన్నది. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరి కొంత సైన్యం కావాలని హజ్రత్ అబూబకర్‌రజికు సమాచారం అందించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అప్పట్లో ఇరాక్‌తో యుద్ధం చేయుచున్న హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు సగం సైన్యాన్ని హజ్రత్ మస్నా, హారిస్‌లకు అప్పగించి మిగిలిన సగం సైన్యాన్ని తీసుకొని హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు సహాయం అందించుటకు చేరుకొమ్మని సందేశం పంపారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు ఈ విధముగా లేఖ వ్రాసారు. నేను ఖాలిద్ రజిను సైన్యాధక్షుడిగా నియమించాను. మీరు వారి కంటే గొప్పవారని, అనుభవజ్ఞులని నాకు తెలుసు. ఆ లేఖ సారంశమేమనగా, దేవుని దాసుడు అతీఖ్ బిన్ అబుల్ ఖాఫా అనగా హజ్రత్ అబూబకర్ రజి అసలు పేరు అతీఖ్ మరియు అబుల్ ఖాఅఫా వారి తండ్రి పేరు.

దేవుని దాసుడు అతీఖ్ బిన్ అబుల్ ఖాఫా హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరహ్ రజికు వ్రాయు లేఖ ఏమనగా, దేవుడు మిమ్ములను కరుణించుగాకా!, సిరియా సైన్య బాధ్యతలు ఖాలిద్ బిన్ వలీద్‌రజికు అప్పగించడం జరిగింది. ఈ విషయంలో మీరు వారిని వ్యతిరేకించకండి. కేవలం వినండి, ఆచరించండి. వారిపై నేను మిమ్ములను కేవలం ఒక పర్యవేక్షకుడిగానే నియమిస్తున్నాను. వారి కంటే మీరు గొప్పవారినే విషయం నాకు తెలుసు. కాని యుద్ధ నేర్పు మీ కంటే ఎక్కువగా ఖాలిద్ బిన్ వలీద్ రజిలో ఉన్నాయని నేను గుర్తించాను. అల్లాహ్ తాలా నన్ను మరియు నిన్ను ఇరువురిని సరైన మార్గంలో నడిపించుగాకా!. హజ్రత్ అబూబకర్ రజిపై విధముగా వ్రాసారు. మరోవైపు ఇరాక్‌లో ఉన్నటు వంటి హిరా అనే నగరం నుండి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజికు ఈ విధముగా లేఖ వ్రాసారు: అల్లాహ్ మిమ్ములను కరుణించుగాకా!. నేను వెంటనే సిరియా చేరుకోవాలని, అక్కడి సైనిక బాధ్యతలను చేపట్టాలని ఆదేశిస్తూ హజ్రత్ అబూబకర్ రజి గారు నాకు లేఖ వ్రాసారు. దేవుని ప్రమాణంగా తెల్పుచున్నాను. నేను ఇలాంటి కోరికలు ఎన్నడు కోరుకోలేదు, ఇలాంటి ఆలోచనలు నాకు ఎన్నడు కలుగలేదు. గతంలో మీకు ఉన్నటు వంటి స్థానమే ఇకపై మీకు కొనసాగును. మేము మీ పట్ల ఎన్నడు అవిధేయతను ప్రదర్శించము. మీతో సంప్రదింపులు జరుపకుండా ఎలాంటి తీర్మాణాలు చేపట్టము. మీరు ముసల్మానులకు నాయకులు, మీ ప్రాధాన్యతను మేము వ్యతిరేకించము. మీ సలహాను చిన్న చూపు చూడము అని వ్రాసారు. (రోషన్ సితారే, గులాం బారి సైఫ్, సంపుటి 2, పుట 19-21) (అస్హా, ముబష్షిర, బషీర్ సాజిద్, పుట 804, అల్ బదర్, పబ్లికేషన్స్, ఉర్దూ బాజార్, లాహోర్, 2000)( సీరతు స్సహాబ, సంపుటి 4, పుట 457, 459, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి) (ఫ్రాంగ్ సీరత్, పుట 110, జవాహిర్ అకాడమి, పబ్లికేషన్స్, కరాచి 2003).

ఇది ఒక విశ్వాసుని గొప్పదనం. ఇరువైపుల నుండి ఎలా విధేయత పూరితమైన వ్యక్తికరణ చేశారో చూడండి.

అజ్‌నాదైన్ యుద్ధం హిజ్రి 13వ సంవత్సరము జమాది ఉల్ అవ్వల్ లో జరిగింది. అజ్‌నాదైన్ అనే నగరం ఫలస్తీన్‌కు ప్రక్కన ఉన్నటు వంటి ఒక నగరం.ఈ నగరంలోనే ఒక లక్ష రోమన్ సైనికులతో ముసల్మానులు యుద్ధం చేశారు. కథనములో ఈ విధముగా గలదు: అజ్‌నాద్ సైన్యానికి అధ్యక్షుడిగా ఖైసర్-ఏ-రోమ్ హర్‌ఖిల్ సోదరుడు థియోడర్ కొనసాగాడు. 35వేల మంది ముస్లిం సైన్యం ఒక లక్ష రోమన్ సైన్యంతో పోరాడి వారిని ఓడించినది. అలా అజ్‌నాదైన్‌ను జయించినది. (అస్హా ముబష్షిరహ్, బషీర్ సాజిద్ , పుట 805, అల్ బదర్ పబ్లికేషన్స్, ఉర్దూ బాజార్ లాహోర్ 2000)( ముఆజముల్ బల్దాన్, సంపుటి 1, పుట 129, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ).

అజ్‌నాదైన్‌ను జయించిన తరువాత ముసల్మాన్‌లు దమిష్కస్‌ను ముట్టడించారు. దీని వివరణ ఇలా గలదు. సిరియా రాజధాని అయినా దమిష్కస్ ప్రపంచంలోనే అతి పురాతనమైన నగరాలలో ఒకటి. హిజ్రి 14వ సంవత్సరం, మొహర్రం మాసంలో ఈ నగరాన్ని ముట్టడించడం జరిగింది. ఈ ముట్టడి 6 నెలల వరకు కొనసాగింది. శత్రువులు కోటలోపల ఉండి కోట ద్వారాలను మూసివేశారు. అందువలన ముస్లిం సైనికుల 5గురు సైన్యాధ్యక్షులు కూడ కోటను నలువైపుల నుండి చుట్టుముట్టారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తన సైన్యంతో కోట తూర్పు ద్వారం ముందు ఎదురుచూడసాగారు, హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వారికి పూర్తి భిన్నముగా పడమటి ద్వారం ముందు ఎదురు చూడసాగారు. మిగిలిన ముగ్గురు సైన్యాధ్యక్షులు కూడ ఇతర కోట ద్వారాల ముందు ఎదురు చూడ సాగారు. రోమన్ సైనికులు అప్పుడప్పుడు మెరుపు దాడులు చేసి తిరిగి కోటలోకి వెళ్ళి దాక్కునేవారు. ఖైసర్ రోమ్ వారికి సైనిక సహాయం అందిస్తాడనే నమ్మకం వారికి అధికముగా ఉండేది. కాని ఇస్లామీయ సైన్యపు ఉత్సాహం వారి నమ్మకాన్ని మట్టిలో కలిపింది. ఒక రాత్రి ఆ నగర వాసులు ఏదో పండుగా చేసుకొంటున్నారు. ఆ పండుగ వేడుకల వలన కోటపై ఉన్న సైన్యం కూడ తమ దృష్టిని ఉత్సాహాల వైపు మళ్లించింది. దానినే అవకాశంగా భావించి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తన కొంత మంది మిత్రులతో కలిసి కోట గోడలపైకి ఎక్కి అక్కడి నుండి నగరంలోకి ప్రవేశించారు. అలా వారు ఆ కోట ద్వారాలను తెరువడంతో ముస్లిం సైన్యం కోటలోకి ప్రవేశించినది. దీనిని గమనించిన నగర వాసులు కోటకు మరోవైపు ఉన్నటు వంటి హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జరహ్ రజితో శాంతి ఒప్పందం చేసుకున్నారు. కాని ఈ విషయం ఖాలిద్ బిన్ వలీద్ రజికు తెలియదు. కావున వారు యుద్ధం చేస్తూనే ఉన్నారు. నగర వాసులు వెంటనే అబూ ఉబైదహ్ రజి వద్దకు చేరుకొని ఖాలిద్ రజి దాడుల నుండి తమను కాపాడమని వేడుకున్నారు. నగర మధ్యలో ఇరు సైనికుల నాయకులు కలుసుకున్నారు. అప్పుడు నగర వాసులు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి మరియు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిల సమక్షంలో మరల శాంతి ఒప్పందంను కుదర్చుకున్నారు. ఎందుకనగా అంతకు ముందు అబూ

ఉబైదహ్ రజి ఒక్కరితో ఒప్పందం చేసుకున్నారు. (అష్రా ముబష్షిరహ్, బషీర్ సాజిద్, పుట 805-806, అల్ బదర్ పబ్లికేషన్స్, ఉర్ధు బాజార్ లాహోర్ 2000)

ఫిహల్ యుద్ధం. ఇది కూడ సిరియా దేశంలోని ఒక నగరం. దమిష్కస్‌ను జయించిన తరువాత ముసల్మానులు మరల ముందుకు కొనసాగారు. ఆ సమయంలో బైసాన్ ప్రాంతంలో రోమన్ సైన్యం ముసల్మానులను ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉన్నదనే విషయం ముసల్మానులకు తెలిసింది. ఆ సమయంలో ముసల్మానులు ఫిహల్ ప్రాంతలో బస చేశారు. రోమన్ సైన్యాధ్యక్షుడు శాంతి ఒప్పందం కోసం తన రాయబారిని హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వద్దకు పంపించాడు. అతడు ఇస్లామీయ సైన్యం వద్దకు చేరుకొని చూడగా, అక్కడ అందరు ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరు సమానులే అనే విధముగా సైనికులు, నాయకులు, అధ్యక్షులు అందరు ఒకేచోట కూర్చుని ఉండడం కనిపించినది. అందుకు ఆ రాయబారి తప్పని పరిస్థితులలో మీ సైన్యాధ్యక్షుడు ఎవరిని సైనికులను అడుగవలసి వచ్చింది. అందుకు ప్రజలు నేలపై కూర్చున్న ఒక సాధారణ వ్యక్తి చూపించడం జరిగింది. ఆ రాయబారి వారి వద్దకు చేరుకొని మీరే ఈ సైన్యానికి అధ్యక్షులా? అని ప్రశ్నించగా అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అవును అని సమాధాన మిచ్చారు. అప్పుడు ఆ రాయబారి మీరు మీ సైన్యాన్ని తీసుకొని వెనుకకు వెళ్ళిపోండి. అందుకు ప్రతి ఫలముగా మీ ప్రతి సైనికుడికి రెండు బంగారు అష్రఫీలను, సైన్యాధ్యక్షుడికి వెయ్యి బంగారు అష్రఫీలు, మీ ఖలీఫాకు రెండు వేల బంగారు అష్రఫీలను బహుమానంగా ఇచ్చెదమని తెల్పినాడు. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అతనిని వ్యతిరేకిస్తూ ఇలా అన్నారు: మేము ధనము కోసమో, సంపద కోసమో మీ వద్దకు రాలేదు. మేము కేవలం అల్లాహ్ వాఖ్యమును ఎలుగెత్తి చాటుటకు వచ్చాము అని నచ్చజెప్పారు. అందుకు ఆ రాయబారి ముస్లిం సైనికులకు హెచ్చరికలు చేస్తూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అతని గర్వంను చూసి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి యుద్ధానికి సన్నహాలు చేయాలని సైన్యాన్ని ఆదేశించారు. ఫలితముగా మరుసటి రోజు ఉదయం యుద్ధం ప్రారంభమైనది. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం మధ్యలో ఉంటూ సైనికులతో చాకచక్యంతో యుద్ధం చేయిస్తున్నారు. అలా ముసల్మానులు తక్కువ సంఖ్యలోనే ఉన్నప్పటికి రోమన్ సైన్యాన్ని ఓడించారు. దాని ఫలితముగా పూర్తి అర్దాన్ ప్రాంతమంతయు ముసల్మానుల ఆధీనంలోకి వచ్చినది. (అష్రా ముబష్షిరహ్, బషీర్ సాజిద్ , పుట 807-808, అల్ బదర్ పబ్లికేషన్స్, ఉర్ధు బాజార్ లాహోర్ 2000) (సీరతుస్సహాబ, షా మొహినొద్దీన్ నద్వీ, సంపుటి 2, పుట 128, దారుల్ ఇషాఅత్, ఉర్దు బాజార్, కరాచి, పాకిస్తాన్).

మొత్తానికి ఫిహల్‌ను జయించిన తరువాత హజ్రత్ అబూఉబైదహ్ రజి హమ్స్ నగరం వైపు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. హమ్స్ కూడ సిరియా నగరాలలో ఒక ప్రముఖ నగరం. ఈ నగరం యుద్ధానికి, సైనిక విన్యాసాలకు పెట్టింది పేరు. లెబ్నాన్ దేశపు అతి పూరతనమైన నగరాలలో ఒకటైన బాల్‌బక్ మార్గ మధ్యలో వచ్చింది. ఈ నగరం దిమష్కస్ నుండి మూడు రాత్రుల ప్రయాణ దూరంలో గలదు. ఆ నగరం నుండి ఈ సైన్యం ప్రయాణిస్తుంది. ఈ నగర ప్రజలు బాల్‌బుత్ అనే విగ్రహాన్ని పూజిస్తుంటారు. గతంలో ఈ విగ్రహారాధనకు ఇది కేంద్రముగా ఉండేది. ఆ నగర వాసులు హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో పోరాడుటకు బదులుగా శాంతి ఒప్పందం చేసుకున్నారు. అందుకు పన్నులు చెల్లించు నిబంధనతో ఆ ఒప్పందం ఆమోదించబడింది. హజ్రత్ అబూఉబైదహ్ రజివారితో ఎలాంటి యుద్ధం చేయలేదు, కేవలం మీరు పన్నులు చెల్లించినచో చాలు, మీ ఒప్పందమును అంగీకరిస్తాము, మీరు మీ ధర్మమును పాటించుకోవచ్చును అని ప్రకటించారు. అలా ఆ నిబంధన మేరకు అంగీకరించడం జరిగింది. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజిహమ్స్‌కు చేరుకొని ఆ నగరాన్ని ముట్టడించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి కూడ వారి వెంటనే ఉన్నారు. నగరవాసులకు ఖైసర్ సైనిక సహాయం చేస్తాడనే నమ్మకం ఉండేది, కాని అనుకున్న సమయానికి సహాయం అందక పోవడంతో నిరాశ చెంది వారు ఆయుధాలను ప్రక్కన పడేసి లొంగిపోయారు. ఆపై శాంతి ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందంతో పాటు వారి ప్రాణాలు, వారి ఆస్తులను కాపాడు విషయంలో కూడ అభయాన్ని ఇవ్వడం జరిగింది. వారి గృహాలు, వారి ప్రార్థన స్థలాలు కూడ రక్షించబడును అని వాగ్దానం చేయడం జరిగింది. వారి గృహాలు కూడ క్షేమముగా ఉంటాయని, వారి మందిరాలు కూడ క్షేమముగా ఉంటాయని పేర్కొనడం జరిగింది. పైగా తమ ధర్మంపై ఉండాలనుకునేవారు తమ ధర్మంపై కొనసాగవచ్చునని కూడ ప్రకటించారు. అందుకు కేవలం జిజియా చెల్లించినచో సరిపోతుందని చెప్పారు. అనగా తమ మతాన్ని అనుసరించాలనుకునే వారు, పన్నులు చెల్లించినచో సరిపోతుందని ప్రకటించారు.

లాజ్కియా విజయం: ఆ తరువాత ముస్లిం సైన్యం సిరియా దేశంలోని మరో నగరమైన లాజ్కియా వైపు ప్రయాణం కొనసాగించింది. ఈ నగరం సముద్రపు అంచున గలదు. పైగా హమ్స్ నగరానికి ప్రక్కన ఉన్నటు వంటి నగరం. మొత్తానికి ఈ నగరాన్ని కూడ ముట్టడి చేశారు. వ్యవస్థ పరంగా, రక్షణ పరంగా ఈ నగరం చాలా పటిష్టమైనది. నగర వాసుల వద్ద చాలా సంపద ఉన్నది. కావున వారిపై ఈ ముట్టడి ఎలాంటి ప్రభావాన్ని చూపలేదు. ఈ నగరాన్ని జయించడానికి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఒక నూతన విధానాన్ని అవలంభించారు. వారు ఒక విశాల మైదానంలో రాత్రి వేళ లోతైన గోతులు త్రవ్వించి, దానిపై గడ్డిని వేసారు. ఉదయం వేళ ముట్టడిని ముగించి హమ్స్‌వైపు ప్రయాణం ప్రారంభించారు. అనగా సైనికులుందరు రాత్రివేళ గోతులు త్రవ్వి దానిపై గడ్డి వేసి, ఏమి తెలియని విధముగా ముట్టడిని ముగించి మేము వెళ్ళిపోతున్నాము అని అనిపించే విధముగా వారు వ్యవహరించారు. నగర వాసులు, సైనికులు ముట్టడి ముగిసిన విషయం తెలుసుకొని ఆనందించ సాగారు. ప్రశాంతంగా నగర ద్వారాలు తెరిచారు. మరోవైపు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి రాత్రికి రాత్రియే తన సైన్యాన్ని తీసుకొని మరల వెనుదిరిగారు. అలా రాత్రివేళలో ఆ గుహలను తలపించు గోతులలో దాచుకున్నారు. వారు ఏర్పాటు చేసుకున్న గుహలలో, టన్నల్స్‌లో దాచుకున్నారు. ఉదయం వేళ కోట ద్వారాలు తెరవడంతోనే ఒక్కసారిగా దాడి చేస్తూ నగరంలోకి ప్రవేశించారు. అలా ఆ నగరాన్ని జయించారు. (సీరతుస్సహాబ, షా మొహినొద్దీన్ నద్వీ, సంపుటి 2, పుట 128, దారుల్ ఇషాఅత్, ఉర్ధు బాజార్, కరాచి, పాకిస్తాన్) (అష్రా ముబష్షిరహ్, బషీర్ సాజిద్ , పుట 809, అల్ బదర్ పబ్లికేషన్స్, ఉర్ధు బాజార్ లాహోర్ 2000) (ముఆజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 6, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

ఇన్షా అల్లాహ్ మిగిలిన భాగాన్ని తరువాత ప్రస్తావించెదను.

పాకిస్తాన్ అహ్మదీయుల కోసం ప్రస్తుత రోజులలో చాలా అధికముగా దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారిని మౌల్వీల నుండి, ప్రభుత్వ అధికారుల దుష్టత్వముల నుండి కాపాడుగాకా!. అక్కడ తీవ్రమైన వ్యతిరేకత భావాలు ఉద్భవిస్తున్నాయి. చట్టాలను కాపాడేవారు, న్యాయము ధర్మము అనే విషయాల అవగాహన లేకుండా వాటిని కూడ నాశనం చేస్తున్నారు. మౌల్వీలు చెప్పిన దానిని అనుసరిస్తున్నారు.వారు తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ఇలా చేస్తున్నారు. నా దృష్టిలో బహుశ వారుతమ రాజకీయపటిష్టతకు ఇలా చేయుచున్నారని పిస్తుంది. కాని ఇది వారి తప్పిదమే. ఈ తప్పిదమే వారి నాశనానికి కారణమవుతుందనే విషయాన్ని వారు మరిచిపోతున్నారు. మనం గతంలో కూడ ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కున్నాము. నేడు కూడ అల్లాహ్ తాలా సహాయ సహకారాలతో ఇన్షాఅల్లాహ్ ఎదుర్కుంటాము. ఒకవేళ వారు ఇలాంటి దుష్టత్వములను వదలిపెట్టనిచో వారి పతనం తప్పనిసరి. అహ్మదీయులు నేటి రోజులలో అధికముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా ఈ కష్టాలనుదూరం చేయుగాకా!, ప్రత్యేకించి పాకిస్తాన్ అహ్మదీయులు మరియు ఇతర దేశాలలో ఉన్నటువంటి అహ్మదీయులందరు అల్లాహ్‌తాలాతో మీ అనుబంధమును పెంచుకోండి. తద్వారా అల్లాహ్ సహాయ సహకారములు త్వరగా అందును గాకా!, ఈ కష్టాల నుండి అక్కడి అహ్మదీయులు మోక్షం పొందురు గాకా!.

(2వ పేజి తరువాత) …….. అప్పుడు వారి మరియు వారి ప్రభువు మధ్యలో మూడవ వారేవరు లేరని గమనించి తన మనస్సులోతుల్లో ఆయనపై గల ప్రేమాభిమానాలను వెలిబుచ్చేందుకు తన పదాలలో ఆ శక్తి వెతుకుచున్నారు. వారి మనోపరిస్థితిని తన ప్రభువు కంటే ఎక్కువగా ఎవరికి తెలుసును అనే విషయజ్ఞానం కూడ ఉంటుంది. అయినా కూడ తన భావాలకు పదరూపాన్నిచ్చి తన పరిస్థితిని అవగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. అటువంటి సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నుండి జాలువారిన పదాలు వారికి అల్లాహ్‌పై గల ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తున్నాయి. కావున వారు (అ) ఆ నోట్‌లో ఇలా వ్రాసుకున్నారు. " ఓ నా ప్రభువు! నా ప్రియ పరిపాలకుడా! నా ప్రియతమ మరియు నా ప్రియమైన దైవమా! ప్రపంచము నీవు కాఫిర్ (అవిశ్వాసి) అని అంటున్నది. కాని నీకంటే ప్రియమైన వారు నాకు మరెవరైనా దొరుకుతారా? . ఒకవేళ ఎవరైనా ఉంటే వారికోసం నిన్ను వదులుకుంటాను. కాని నేను గమణించిన దేమిటంటే ప్రజలు ప్రపంచము నుండి దూరమైనప్పుడు మరియు నా స్నేహితులకు శత్రువులకు ఇప్పుడు నేను ఏ పరిస్థితులలో ఉన్నానో తెలియని సమయంలో నీవు నన్ను మేలుకొల్పు. ప్రేమతో నేను నీతోనే ఉన్నాను. నీవు దు:ఖిచకు అంటావు. కావున ఓ నా ప్రియపరిపాలకుడా! ఇంత ఉపకారం చేస్తున్న నిన్ను నేను విడుచట ఎలా సాధ్యమౌతుంది. అసాధ్యం, అసాధ్యం. " (అన్వారుల్ ఉలూమ్ సంపుటి 1, పుట 375-376)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి హృదయంలో గల దైవ ప్రేమ అభిమానం ముందు ఇతర ప్రేమలన్ని బలాదూరే. మరియు వారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశానికి నిలువెత్తు నిదర్శనం వంటి వారు. " అల్ హుబ్బు ఫిల్లాహి వల్‌బుఘ్జు ఫిల్లాహి" (అబూదావూద్ కితాబ్ సున్నహ్) అనగా నిజమైన విశ్వాసి ప్రతి ప్రేమ మరియు అసంతృప్తి దైవ ప్రేమా మరియు దైవ అసంతృప్తికి అనుసంధానమై ఉంటాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవంతో నిజమైన అభిమాన ప్రమాణం గురించి తన ఒక ఫార్సి పద్యంలో ఇలా తెల్పినారు. "హర్ చా ఘైర్ కుదా బఖాతిర్ తస్త్, ఆన్‌బుత్ తసే యే బ ఇమాన్ సత్, ………

దైవానికి సాటిగా ఏ వస్తువైతే నీ మనస్సులో ఉందో అది నీ హృదయము యొక్క విగ్రహం. కావున నీవు రహస్య విగ్రహాల నుండి జాగారూకతతో ఉంటూ తమ హృదయాంతరాలను ఈ విగ్రహాల నుండి తమను తాము రక్షించుకొనుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు తన నిజసృష్టి కర్తపై గల ప్రేమా మరియు స్వాభిమానంపై గర్వముగా ఉండేది. కావున ఒక సంఘటణ ఇలా గలదు. క్రీ॥ శ॥ 1904వ సం॥లో వారు (అ) మౌల్వీ కరీమోద్దిన్ వ్యాజ్యములో ఉండగా హిందూ మేజిస్రీట్ దురాలోచనలో ఉన్నారని వారి(అ) ని జైలుకు పంపేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిసింది. ఆ సమయంలో వారు కొద్దిగా అలసట వలన పడుకొని ఉన్నారు. ఈ వార్త తెలియగానే ఆవేశంగా లేచి కూర్చొని చాలా బిగ్గరగా ఇలా అన్నారు. వారు దైవ సింహాన్ని ముట్టుకొని చూడనియ్యి. (సీరతుల్ మహ్ది సంపుటి 1, భాగం 1, పుట 86)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి యొక్క పద్యములో ఇలా తెల్పుచున్నారు.

జో ఖుదాకా హై ఉసే లల్‌కార్నా అచ్చ నహీం
హాత్ షేరోంపే నా డాల్ ఏ రుబయే జారో నజార్.
సర్‌సే మేరే పావూం తక్ ఓ యార్ ముజ్ మే హై నిహాం,
యే మేరే బద్ ఖ్వా కర్నా హెూష్ కర్‌కే ముజ్‌పే వార్.

అనగా దైవ ప్రత్యేక దాసులను రెచ్చగొట్టడం శ్రేయస్సుకరం కాదు. నా కళ్ళముందే ఉన్న ఓ నా శత్రువు! దైవ సింహాన్ని ముట్టుకోకుము. నా తల నుండి పాదాల వరకు అణువణులో ఆ దైవం నాలో లీనమై ఉన్నాడు. కావున నాకు కష్టము కలుగాలని కాంక్షించేవాడా! జాగ్రతగా నన్ను డీ కొట్టుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇబ్బంది పెట్టుందుకై మరియు వారి మిషన్‌లో ఆటంకాలను సృష్టించేందుకు అనేక రకాలుగా ఇబ్బంది పెట్టినారు. మరియు నేరపూరిత మరియు హత్యా యత్న వ్యాజ్యాలు వేసినారు. అయినా వారికి అల్లాహ్‌పై గల ప్రేమాభిమానాల వలన తనను ఈ ఇబ్బందులు ఆపదలన్నింటిలో నుండి బయట పడెస్తాడనే విశ్వాసం ఎంతగా ఉండేదో చూడండి.

ఇది 1897కు సంబంధించిన సంఘటన . హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై వ్యతిరేకులు మార్టెన్ క్లార్క్‌పై హత్య యత్నా నిందవేసి నేరపూరిత వ్యాజ్యాన్ని వేసినారు. కాని అల్లాహ్ తాలా ఎప్పటిలాగే ఈ సారి కూడ వ్యతిరేకుల ప్రణాళికలను సఫలం కానివ్వలేదు. మరియు వారు అలైహిస్సలాం సమయానికి ముందే నిర్దోషిగా విడుదల అవుతారని శుభవార్తను అందించినారు. ఇదే విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు. " అల్లాహ్ తాలా నాకు ముందుగానే శుభవార్త నందించినాడు మరియు నేను ఆయన సహాయ సహకారముల కొరకే వేచి చూస్తున్నాను. అందువల్ల నేను దైవ భవిష్యవాణి ప్రారంభములో సంతోషముగా ఉన్నాను. మరియు అంతిమ ఫలితము ఉపయోగ కరముగా ఉంటుందని విశ్వసిస్తున్నాను. నా సంఘ సభ్యులు భయపడవలసిన పని లేదు. " ( కితాబుల్ బరియ్యా, మొదటి ఎడిషన్ , పుట 237)

ఆ వ్యాజ్యమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరోచోట ఇలా పేర్కున్నారు. " నా వెంట దైవం ఉన్నాడు. వారి వెంట లేడు. అల్లాహ్ తాలా తన నిర్ణయాన్ని నాకు తెలిపినాడు. కావున ఈ వ్యాజ్యములో ప్రపంచమంతయు నాకు పోటిగా నిలబడిన నాకు భయము లేదు. ఎందుకనగా నేను ఆయన్నే విశ్వసిస్తున్నాను. ఆయన తలచినదే జరుగుతుంది. అల్లాహ్ సువార్తవాణి తరువాత కూడ సందేహించడం నేను మహా పాపమని భావిస్తున్నాను. " ( హయాతే అహ్మద్ సంపుటి 4, పుట 597-598)

ఈ సంఘటణతో అల్లాహ్‌కు వారి (అ)కి ఒక దృఢ సంబంధమున్నదని అర్థమవుతుంది. అందువలనే వారికి జీవిత ప్రతి దశలోను అల్లాహ్ యొక్క ప్రత్యేక సహాయము సహకారములు అందుచుండేవి. వారు (అ) ఇదే విషయాన్ని తన పద్యములో ఇలా వివరించారు.

" ఖుదాకే పాక్ లోగోంకో ఖుదాకి నుస్రత్ ఆతి హై.
జబ్ ఆతి హైతో ఫిర్ ఆలంకో ఎక్ ఆలం దిఖాతి హై.
ఓ బన్‌తి హై హవా అవుర్ హర్ ఖస్ రహ్‌కో ఉడాతి హై.
ఓ హెూజాతి హై ఆగ్ అవుర్ హర్ ముఖాలిఫ్‌కో జలాతిహై.
కభి వో ఖాక్ హెూకర్ దుష్మనోం కే సర్ పర్ పడితి హై.
కభి హెూకర్ ఓ పాని ఉన్‌పే ఎక్ తూఫాన్ లాతిహై.
ఘర్జ్ రుక్‌తే నహి హర్‌గిజ్ ఖుదాకే కామ్ బందోం సే.
భలా ఖాలిక్ కే ఆగే ఖల్ఖ్ కీ కుచ్ఛ్ పేష్ జాతి హై.

అనగా దైవ అవతార పురుషులకే దైవ సహాయం అందుతుంది. అది అందినప్పుడు యావత్తు విశ్వానికి ఒక నిదర్శనాన్ని చూపిస్తుంది. అది వాయువై ప్రతి ఎండిపోసను లేపుకెళ్ళుతుంది. అది అగ్ని లాగా మారి ప్రతి వ్యతిరేకిని దహిస్తుంది. ఒక్కొసారి అది ఇసుక తుఫానై శత్రువులపై విరుచుక పడుతుంది. మరొకసారి అది నీటి ఉప్పేనలాగా మారి వారిపై జల ప్రళయాన్ని తీసుకోస్తుంది. కావున ఏదేమైనా మానవుని వ్యతిరేకత వలన దైవ కార్యములు ఎప్పుడు ఆగిపోవు. సృష్టి కర్తముందు సృష్టి ఏమైన చేయగులుతుందా? చెప్పండి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన సృష్టికర్తతో ఎంతటి ప్రేమాభిమానలైతే ఉండేవో అంతగానే అల్లాహ్ తాలా కూడ వారి విశ్వాసాన్ని, అభిమానాన్ని గుర్తించి గౌరవించినాడు. అల్లాహ్ వారి (అ)తో అనేక మార్లు సంభాషించినాడు మరియు వారిపై దివ్యవాణుల వర్షాన్ని కురిపించినాడు. వాటి అనేక భవిష్యవాణులు కూడ ఉన్నాయి. ఆ దివ్యవాణులనే వారు (అ) తమ సత్యానికి నిదర్శనముగా చూపినారు. మరియు ఆయా భవిష్యవాణులు వైభవముగా పూర్తి అవడాన్ని కూడ మనము నిత్యం గమనిస్తూనే ఉన్నాము.

వారు (అ) అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ మహ్ది మౌవూద్‌గా పంపినారని దృఢ మరియు పరిపూర్ణ విశ్వాసం ఉండేది. వారి అలైహిస్సలాంకు అల్లాహ్ సర్వ వాగ్దానాలపై సంపూర్ణ విశ్వాసం ఉండేది. మరియు ఏది ఏమైనా దైవ వాక్కు వృధా కాదనే నమ్మకంతో ఉండేవారు. ఇదే విషయాన్ని

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 05 NOV 2020 Issue No. 45.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

తనవారే కాక పరులు కూడ అంగీకరిస్తున్నారు. భారతదేశ ఒక ఆంగ్లేయ పత్రిక పయనీర్ వారి(అ) మరణ సమయంలో వారి(అ)ని గూర్చి ఇలా ప్రచురించారు. " మిర్జా సాహెబ్‌కు తన ప్రకటణ పట్ల ఎప్పుడు ఎలాంటి సందేహం కలుగలేదు. వారు (అ) పూర్తి చిత్తశుద్ధి స్వచ్ఛతతో వారిపై దివ్య వాణి అవతరిస్తున్నదని మరియు వారికి ఒక విశిష్ట చమత్కార శక్తి ప్రసాదించబడిందని పరిపూర్ణముగా విశ్వసించేవారు."(సీరతుల్ మహ్దీ సంపుటి 1, పుట 255)

అల్లాహ్ తాలాపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనస్సులో గల అమిత ప్రేమాభిమానాలు కేవలం తమ వరకే పరిమితం కాకుండా ఆ ప్రేమాభిమానాల జ్యోతి ఇతరులలోను ప్రజ్వరిల్లాలని ఆకాక్షించేవారు. కావున వారు (అ) తమ కిష్తియే నూహ్ పుస్తకములో ఇలా పేర్కొన్నారు. " తనకు సర్వ శక్తి వంతుడైనా ఒక దైవం గలడని ఇప్పటికి తెలుసుకోని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. మనదైవమే మన స్వర్గం. మన అత్యున్నత అభిరుచులన్ని మన దైవంలోనే ఉన్నాయి. ఎందుకంటే ఆయన్ను దర్శించినాము. మరియు ప్రతి సౌందర్యాన్ని ఆయన యందే పొందినాము. ఈ ధనాన్ని ప్రాణం ఇచ్చి సంపాదించవలసి వచ్చిన సంపాదించ వలసిందే. మరియు ఈ వైడుర్యాన్ని కొనేందుకై తనకు తాను కోల్పోవలసి వచ్చినను దీనిని కొనవలసిందే. ఓ అభాగ్యులారా! మీరు ఈ చెలిమను చేరండి. ఇది సత్య జీవపు చెలిమ. ఇది దాహాన్ని తీర్చి మిమ్ము రక్షిస్తుంది. నేను ఏం చేయను?. ఈ శుభవార్తను హృదయాలలో ఎలా నిలుపను?. ఏ ఢంకాను మ్రోగించి ఇదిగో ఈయనే మీ దేవుడని ప్రజలకు తెలుపను?. వీరి చెవులు వినబడుటకు ఏ మందుతో వైద్యం చేయను?. ఒకవేళ మీరు దైవంతో దృ సంబంధాన్ని ఏర్పర్చుకుంటే దైవం ఖచ్చితముగా మీవాడేనని గుర్తించండి."(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-22)

వారి(అ) హృదయంలో అల్లాహ్ ప్రేమాభిమానల అగ్ని ఎంత ఉప్పొంగుతున్నదంటే దాని ముందు ఇతర సకల ప్రేమలు దిగదుడుపే. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచాన్ని త్యజిస్తున్నా కొద్ది అల్లాహ్ తాలా వారికి ఇరులోకాల వరాలను ప్రసాదించినాడు. కాని వారి (అ) దృష్టిలో అల్లాహ్‌పై ప్రేమాభిమానము మరియు సామిప్యత ముందు సకల వరాలు అల్పమైనవి.

ఇంతేగాదు. అల్లాహ్ తాలా ప్రియమైన గ్రంథము ఖుర్ఆన్ కరీం అది మానవుల సంస్కరణకై చిట్ట చివరి ధర్మ శాస్త్రముగా ప్రపంచములో అవతరించబడింది. దానికి దైవ వాక్కు అనే స్థాయి మరియు గౌరవం ఉంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు దానిపై అమితమైన ప్రేమా ఇష్టము ఉండేది. ఖుర్ఆన్ కరీంను ఎలా గౌరవించి అభిమానించాలి, ప్రేమించి ఇష్టపడాలి అనే అనిర్వచనీయమైన పద్ధతులను తమరు ఆచరించి సర్వ మానవాళికి నేర్పినారు. ఖుర్ఆన్ కరీంను ప్రేమించేందుకు వారు (అ) అవలంభించిన పద్ధతికి సాటి లభించదు. ఖుర్ఆన్‌ను వారు తమ హృదయములో నింపుకొని తమ అనుయాయుల హృదయాలలో నింపినారు. దీని వైభవం, ఘనత ముందు ఇతరులపై భయానక వాతవరణం ఏర్పడింది. మరియు దీని సత్యతను మహోన్నతను సకల దైవ గ్రంథాల ముందు నిరుపమైందని చాటినారు. ఇందుకై వ్యతిరేకులను సైతం పోటీకి ఆహ్వానించినారు. ఈ విధమైన ఖుర్ఆన్ ప్రేమాభిమానాలు పరిరక్షణ మరెక్కడ కనిపించదు. ఈ విషయాన్ని గూర్చి వారు (అ) ఇలా తెల్పినారు.

" దిల్ మే యహీ హై హర్ దమ్, తేరా సహీఫ చూమూం.
ఖుర్ఆన్ కే గిర్ద్ ఘూమూ కాబా మేరా యహీ హై. "

అనగా (నా మనస్సంతా ఈ గ్రంథమే నిండియున్నది. ఈ గ్రంథాన్నే పఠించాలనిపిస్తుంది. ఖుర్ఆన్ చుట్ట ప్రదక్షణలు చేయాలనుంది. ఎందుకనగా ఇదికూడ నాకు ప్రియమైన కాబా తో సమానం. ) అంటే ఖుర్ఆన్ సుగుణాలు అందరికి తెలిసినవే దీనితో గల నా ప్రేమకు కారణమేమిటంటే ఓ నా ఆకాశ ప్రభువు! ఇది స్వయముగా నీవే అవతరింపజేసిన పవిత్ర గ్రంథము. ఎల్లప్పుడు దీనినే పఠించాలని, దీని చుట్టూ ప్రదక్షణలు చేయాలని నా మనస్సు కోరుకుంటున్నది.

మరోచోట ఖుర్ఆన్ కరీం విశిష్టత గొప్పదనం గూర్చి ప్రస్తావిస్తూ వారు (అ) ఇట్లు తెల్పినారు.

" జమాలో హుస్న్ ఖుర్ఆన్ నూరే జాం హర్ ముసల్మాం హై.
ఖమర్ హై చాంద్ అవురోంకా హమార చాంద్ ఖుర్ఆం హై."

అనగా ఖుర్ఆన్ వైభవము సౌందర్యము ప్రతి ముసల్మానుల యొక్క ప్రాణం. చంద్రుడు ఇతరులకు ప్రకాశకుడైతే, ఖుర్ఆన్ మాకు ప్రకాశకుడు.

వారు (అ) ప్రఖ్యాతిగాంచిన బరాహీనే అహ్మదియ్యా పుస్తకములో ఒక చోట ఇలా వ్రాసినారు. " ఖుర్ఆన్ షరీఫ్ గ్రంథము తన మహోన్నతులను వివేకాలను సత్యతలను మరియు తన సమోయోచిత సంభాషణలు, విజ్ఞాన మార్గ దర్శకాలు మరియు తన ఆధ్యాత్మిక కాంతులను గూర్చి తానే స్వయముగా ప్రకటించింది. మరియు ఆయా సుగుణాలలో దానికి సాటి మేటి లేదని స్వయముగా నిరూపించింది. దీని సుగుణాలను మరియు అద్భుతాలను కేవలం ముసల్మానులు మాత్రమే కనుగొనలేదు. దాని అద్భుతాలను తానే స్వయముగా ప్రకటిస్తున్నది. మరియు తనకు సాటి మేటి లేదన్నది విశ్వమంతటికి సాటి చెప్పుచున్నది. అంతేగాకా హల్ మిన్ మహారిజ్ అని గట్టిగా ఢంకా మ్రోగించుచున్నది. మరియు ఎవరైనా దాని సుక్ష్మాంశాలు మరియు సత్యాలు కేవలం రెండు మూడే ఉన్నాయేమోనని ఏ అవివేకి అయినా సందేహించవచ్చు. అందుకే దాని సుక్ష్మాంశాలు, సత్యాలు పూర్తిగా నిండి ఉన్న సముద్రం వలే ఉప్పొంగుతూ ఆకాశ నక్షత్రాల వలె ఎటు చూసిన కనిపిస్తుంది. " ( బరాహీనే అహ్మదియ్యా భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి1, పుట 662-663) పాద పీఠిక 11).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్ఆన్‌పై గల ప్రేమ మనకు వారి అనేక పుస్తకాలలోనే గాకా వారి పద్యాలలోను స్పష్టముగా కనిపిస్తుంది. మరియు ఇటువంటి దృశ్యమే మనకు వారి మాటలలో కనిపిస్తుంది. కావున వారి అలైహిస్సలాం జీవితమంత ఖుర్ఆన్‌పై ప్రేమ మరియు వైభవాన్ని ఘనతను చాటుటలో గడిచిపోయినదని చెప్పవచ్చు. ఇదే విషయాన్ని వారు అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పినారు. " యుక్త వయస్సు తరువాత ఇప్పుడు నేను వృద్ధాప్యంనకు చేరుకున్నాను. నేను ఎప్పుడు ప్రపంచ పనులలో మునిగి పోలేదని కేవలం ధార్మిక పనులలోనే నాకు అమిత ఆసక్తి ఉండేదని సాక్ష్యమిచ్చేవారు నేటికి అనేక మంది ఉన్నారు. నేను ఖుర్ఆన్ గ్రంథము అత్యంత ప్రవిత్రమైనదని మరియు ఆధ్యాత్మిక విజ్ఞాన వివేకాలతో నిండి యున్నదని గమనించాను". ( సనాతన్ ధర్మ్ రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 474).

**నూరుల్ ఇస్లాం**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz